www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 237 శుక్రవారం, మే 22, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ఎబోలా వైరస్ విజృంభణ

- ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా
- ఎయిర్‌పోర్ట్‌లో అడ్వయిజరీ జారీ



**న్యూఢిల్లీ, మే 21:** ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ మిగతా2లో...

## కార్మికులకు ప్రభుత్వం

# శుభవార్త

- కనీస వేతనాలు అమలుకు నిర్ణయం
- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 21:** కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, మిగతా2లో...



## తెలుగు రాష్ట్రాల్లో

# నిప్పుల వాన

**ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు**

**పిడుగురాళ్లలో 48.1 ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు**

**హైదరాబాద్/విజయవాడ, మే 2:** ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. అంతకంతకూ ఎండ తీవ్రత పెరిగిపోయి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయో ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు మిగతా2లో...

## కొనుగోలు కేంద్రాల్లో

# మరణమృదంగం

రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా

ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు

23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి

సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ



2లో

## మణుగూరు-రామగుండం

# రైల్వే లైన్‌కు ఆమోదం

- రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం
- మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ
- రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ



**న్యూఢిల్లీ, మే 21** తెలంగాణలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం మిగతా2లో...

# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

**అధికారులతో గవర్నర్ మల్హోత్రా మంతనాలు**



2లో

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

**కాళేశ్వరం,మే 21:** సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక

మిగతా2లో...

**కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక**

**పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు**



# విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

- ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

**చెన్నై, మే 21:** తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన

మిగతా2లో...




# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

- సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్
- రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 21:** దేశం కోసం ప్రాణాలర్పించిన మహానాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది.

మిగతా2లో...



# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

- 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్, మే 21** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ పక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది. 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ మిగతా2లో...

## హిందువుల మనోభావాలను

# దెబ్బతీసేలా గోవధ

- గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, మే 21:** తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

(మొదటి పేజీ తరువాయి)

రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణ లోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటును, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

**హైదరాబాద్, మే 21:** పంట కొను గోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూ లుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకాని తనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు.

ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసేవారు.

గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు.

కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.

రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్‌ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్‌ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు.ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ పక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు.

## హిందువుల మనోభావాలను

# దెబ్బతీసేలా గోవధ

(మొదటి పేజీ తరువాయి)

గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఎబోలా వైరస్ విజృంభణ

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు. కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసొలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

**ముంబయి, మే 21:**రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే, గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ట ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.25 వద్ద బలంగా ప్రారంభమై, ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 96.45 వద్ద ట్రేడయ్యింది. బుధవారం నాటి ముగింపు ధర 96.86తో పోలిస్తే ఇది 41 పైసల రికవరీని సూచిస్తోంది.

# విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది.జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత.. పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్‌ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత.. సభ్యత్వ పునరుద్ధరణను కేసీఆర్ ప్రారంభించనున్నారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

## ఆరుగురు మానసిక వికలాంగులను సురక్షితంగా సెకండ్ ఛాన్స్ మిషన్ ఆసుపత్రి"కి తరలింపు





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 21 (పీపుల్స్ న్యూస్) :** గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు మానసిక వికలాంగులను సురక్షితంగా యాప్రాల్ లోని "సెకండ్ ఛాన్స్ మిషన్ ఆసుపత్రి"కి తరలించారు. గాంధీ ఆసుపత్రి యాజమాన్యం , పోలీసుల సంయుక్త సహకారంతో, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆరుగురు మానసిక వికలాంగులను వారి సంరక్షణార్థం యాప్రాల్‌లోని సురక్షిత ఆశ్రయానికి తరలించారు. గత కొన్ని రోజులుగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మానసిక స్థితి సరిగ్గా లేక, తమను తాము చూసుకోలేని స్థితిలో ఉన్నారు. ఎవరూ లేని ఆరుగురు వ్యక్తులను గాంధీ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో యాప్రాల్‌లోని "సెకండ్ ఛాన్స్ మిషన్ హాస్పిటల్" (ఆశ్రయం) కు తరలించారు. తద్వారా వారికి మెరుగైన సంరక్షణ, వసతి లభించనున్నాయి. తరలించిన వారిలో ఒక మహిళ ఉన్నారు. ఆమెను ఆమె పెద్దన్న అనుమతి సమక్షంలో సురక్షితంగా ఆశ్రయానికి తరలించారు. మిగిలిన ఐదుగురు వ్యక్తులను ఎవరైనా గుర్తిస్తే, వారి కుటుంబ సభ్యుల సమాచారం కోసం తక్షణమే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ మానవతా కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. వాణి, డాక్టర్ నవీన్, చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, చిలకలగూడ ఎస్.హెచ్.ఓ రామకృష్ణ, సెకండ్ ఛాన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ మెల్విన్, చిలకలగూడ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్ , ఆసుపత్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐపీఎల్ మ్యాచ్ కు వచ్చే ప్రేక్షకులు నిర్ణీత సమయానికి స్టేడియంకి చేరుకోవాలి

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 21 (పీపుల్స్ న్యూస్) :** ఐపీఎల్ మ్యాచ్ కు వచ్చే ప్రేక్షకులు నిర్ణీత సమయానికి (గంట ముందే) స్టేడియంకి చేరుకుని తమకు కేటాయించిన సీట్లలో కూర్చోవాలని నిర్వాహకులు తెలిపారు. జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ లో మీ గేటుకు సంబంధించిన గూగుల్ మ్యాప్ ఉపయోగించుకోనీ మీ సీట్ నెంబర్ను దగ్గరికి చేరుకోవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైన్ బోర్డును ఫాలో అవ్వాలని తెలిపారు. సైన్ బోర్డ్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మీ గేటును గూగుల్ మ్యాప్ ద్వారా సులభంగా చేరుకోవచ్చునని తెలిపారు. కొన్ని ఫేక్ వెబ్సైట్స్ టికెట్ సెల్లింగ్ కోసం ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది వాటి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసర సమయంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ మ్యాప్ స్టేడియంలో ప్రదర్శించడం జరిగిందన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 ని ఉపయోగించుకోవాలన్నారు.

## మానసిక వికలాంగ మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించిన గోషామహల్ పోలీసులు







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 21 (పీపుల్స్ న్యూస్) :** అపరిచిత మానసిక వికలాంగ మహిళను గోషామహల్ పోలీసులు సురక్షితంగా రక్షించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 20న సాయంత్రం సుమారు 17:50 గంటల సమయంలో, జోషివాడి ప్రాంతంలో ఒక మహిళ బట్టలు లేకుండా తిరుగుతున్నట్లు గోషామహల్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య కి సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే, గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ విమల, మహిళా పోలీస్ కానిస్టేబుల్ దివ్య, హోంగార్డ్ రేవణ స్వామిలు కాలినడకన తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ సదరు మహిళ స్థానిక కాలనీవాసుల ఇంటి వద్ద దుస్తులు లేకుండా కూర్చొని ఉండటాన్ని గమనించారు. మహిళా సిబ్బంది తక్షణమే స్పందించి, కాలనీవాసుల నుండి ఒక చీరను సేకరించి, ఆమెకు అత్యంత గౌరవప్రదంగా కట్టించారు. అనంతరం ఆమెను విచారించగా, మానసిక స్థితి సరిగ్గా లేకపోవడం వల్ల ఆమె తన పేరు కానీ, చిరునామా కానీ చెప్పలేకపోయింది. స్థానికంగా విచారించినప్పటికీ ఆమెకు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లభించలేదు. ఆమె భద్రతను దృష్ట్యా, పోలీసులు ఆ మహిళను ఆమె మెడలోని బంగారు గొలుసు (గుండ్లు) తో సహా సురక్షితంగా గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గుర్తింపు కోసం ఆమె ఫోటోను వివిధ పోలీస్ సమాచార గ్రూపులలో పంపించారు. ఈ క్రమంలో హోంగార్డ్ రేవణ స్వామి ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి అక్కడ ఎవరైనా తప్పిపోయిన రోగులు ఉన్నారా అని విచారించగా, ఆసుపత్రి నుండి ఒక మహిళ తప్పిపోయినట్లు తెలిసింది. ఆ వివరాలు ఈమెతో సరిపోలడంతో, హోంగార్డ్ రేవణ స్వామి తక్షణమే ఆమె కుమారుడిని గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. తగిన ధృవీకరణ , గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం, సదరు మహిళను ఆమె బంగారు గొలుసుతో సహా సురక్షితంగా ఆమె కుమారుడికి అప్పగించారు. సకాలంలో స్పందించి, మహిళకు రక్షణ కల్పించి, కుటుంబంతో చేర్చిన గోషామహల్ పోలీస్ సిబ్బందిని స్థానిక ప్రజలు, ఉన్నతాధికారులు ఎంతగానో అభినందించారు

# కార్పోరేట్ శక్తులకు కోట్ల రూపాయల ప్రజాధనం ధారాదత్తం చేస్తూ ప్రజలపై భారం మోపుతున్న మోడీ

**-- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**



**బాలానగర్ మే 22 ( పీపుల్స్ న్యూస్):**కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిందని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ధ్వజమెత్తారు. యూపీఏ హయాంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజలపై భారాలు వేయలేదని గుర్తుచేశారు. ముడి చమురు ధరలు తగ్గిన కేంద్రం ఎక్సైజ్, సుంకాలు సెస్సుల పేరుతో ప్రజలను దోచుకుంటోం దన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ ' డబులింజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలలో పాలన అద్భుతం, అమోఘం యావత్ దేశ అభివృద్ధి వికసిత్ భారత్ వైపు దూసు కెళ్తుంది. రాష్ట్రాల పాలనలో అన్ని రంగాల్లో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని ' ఊదర గొట్టిన ప్రసంగాలకు, మీడియా కల్పిం చిన విస్తృత ప్రచారం చూసి ప్రజలు నిజంగానే నమ్మారని పిస్తోంది. ఆయా రాష్ట్రాలలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయని బీజేపీ పాలిత రాష్ట్రాలలో, కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయగంలో నడుస్తుందని మోడీ భజనపరులు కీర్తిస్తున్నారు అని అన్నారు. ఇదంతా చూసి ప్రజలు ఓట్లను వేసి గెలిపిస్తే వారం తిరగకముందే దేశమం తటా తిరుగుతూ దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది ప్రజలు దేశ భక్తిని చాటుకోవాలంటూ ఉచిత పొదుపు సూత్రాలను వల్లెవేస్తూ, ప్రజలు దుబారా ఖర్చును తగ్గించుకోవాలని కర్తవ్య బోధన చేసారని అని అన్నారు. దేశ ఆర్థిక క్లిష్ట పరిస్థితుల నుంచి గట్టెక్కించే తన కర్తవ్యాన్ని, తన దుబారా ఖర్చులను తగ్గించుకోవడం మర్చిపోయి ఈ ఆర్థిక సంక్షోభ భారాన్ని దేశభక్తితో సామాన్య ప్రజలు భరించాలని చేతులు దులుపుకోవడం తన పన్నెండేండ్ల పాలన పతనావస్థ స్థితికి చేరిందని చెప్తున్నట్లే. ఇప్పటికే రూపాయి విలువ రికార్డు స్థాయిలో డాలర్ ఏ రూ. 96.90 వారం నుంచి బ్రేక్ లేకుండా పడుతున్న రూపాయి దిగజారి వందకు చేరువలో పతనా స్థితికి వెళ్తంది. డాలర్ తో పోటీపడి ప్రపంచ ఆర్థిక రంగంలో అగ్రగామి దేశంగా ఎలా నిలుస్తుంది? 500 ట్రిలియన్ డాలర్లకు ఎప్పుడు చేరువ వుతుంది? మనది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటూ విదేశాల్లో మోదీ గప్పాలు కొడుతూ తన అసమర్థతను ప్రజలపై రుద్దుతున్నారు విమర్శించారు.

# బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే పాకులాట..!

**అధికారుల తిరుగుబాటుకు సమాయత్తమా..?**

**-- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావుపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం**



**బాలానగర్ మే 22 ( పీపుల్స్ న్యూస్):**కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. నియోజకవర్గంలో 90 శాతం అభివృద్ధి పూర్తయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తరచూ మైకుల ముందు చెప్పుకుంటున్నారని, ఇటీవల చెరబండరాజు నగర్ శ్మశానవాటిక పరిస్థితి మాత్రం ఎందుకు దయనీయంగా ఉందో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. శ్మశానవాటిక అభివృద్ధి అంశంపై బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు మాట్లాడటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల్లో తమ ఉనికిని నిలబెట్టుకోవడానికే ఎమ్మెల్యే పర్యటనలు చేస్తున్నారని, అసలు అభివృద్ధి జరిగి ఉంటే అధికారులను వెంటబెట్టుకుని డ్రామాలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అధికారులను ఇబ్బందులకు గురిచేయడం సరైన సంప్రదాయం కాదని యుగంధర్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యే వ్యవహార శైలిపై అధికార యంత్రాంగంలో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అధికారులు ఇప్పటికే విసుగు చెందారని పేర్కొన్నారు."నివురు గప్పిన నిప్పులా ఉన్న అధికార యంత్రాంగం ఎప్పుడు తిరుగుబాటు చేస్తుందో చెప్పలేం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని గుర్తుచేసిన ఆయన, ప్రజలు వాస్తవాలను గుర్తించి బీఆర్ఎస్ ప్రచారాన్ని నమ్మవద్దని పిలుపునిచ్చారు.

# సైబర్ కేటుగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 21 (పీపుల్స్ న్యూస్) :** టెలికాం మౌలిక సదుపాయాలను అడ్డుపెట్టుకొని అమాయక ప్రజలను నిలువునా దోచుకుంటున్న సైబర్ కేటుగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. సైబర్ మోసాలను సమర్థవంతంగా అరికట్టేందుకు తీసుకోవాల్సిన వ్యవస్థాగత చర్యలపై కేంద్ర మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ గురువారం ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ భేటీలో కేంద్ర టెలికాం శాఖ ఉన్నతాధికారులతో పాటు, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధానంగా హైదరాబాద్ పోలీసులు ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్ 3.0'పై సుదీర్ఘంగా చర్చించారు. వేల సంఖ్యలో 'ఘోస్ట్ సిమ్' కార్డుల నెట్‌వర్క్ను ఛేదించడంలో హైదరాబాద్ పోలీసులు ప్రదర్శించిన చాకచక్యాన్ని, వారు ఉపయోగించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాల విషయంలో కేవలం ఫిర్యాదులు అందిన తర్వాత స్పందించడం కాకుండా, 'ఇంటెలిజెన్స్ లెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్' విధానాన్ని అవలంబించాలని సమావేశంలో నిర్ణయించారు. దీని ద్వారా నేరం జరగకముందే ముందస్తు సమాచారంతో నేరగాళ్లను పసిగట్టేలా చర్యలు తీసుకోనున్నారని తెలిపారు. టెలికాం శాఖ, దర్యాప్తు సంస్థల మధ్య సమాచార మార్పిడి మరింత వేగంగా, పారదర్శకతతో ఉండాలని నిర్ణయించారు.అప్పుడే మోసగాళ్లను మూలాల్లోనే దెబ్బతీయగలమని స్పష్టం చేశారు.సాంకేతిక వ్యవస్థలు ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి,వారికి రక్షణ కల్పించడానికి ఉపయోగపడాలి తప్ప, నేరాలకు మార్గాలుగా మారకూడదని మంత్రి అభిప్రాయపడ్డారు. సైబర్ భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. టెలికాం శాఖ ,పోలీసు విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచడం, పౌరుల ఆర్థిక, వ్యక్తిగత రక్షణే ధ్యేయంగా పటిష్టమైన ముందస్తు నివారణ యంత్రాంగాలను ఏర్పాటు చేయడం,నకిలీ సిమ్ కార్డుల చలామణిని అరికట్టడం,దుర్వినియోగం అవుతున్న టెలికాం నెట్‌వర్క్ పై కఠిన చర్యలు తీసుకోవడం,మూలస్థాయిలోనే నేరాల ను నిరోధించేలా రెగ్యులేటరీ (నియంత్రణ) వ్యవస్థలను బలోపేతం చేయడం పలు అంశాలపై సమావేశంలో నిర్ణయించారు.


# పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్‌ను తగ్గించాలి

**బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పి. చరణ్ సింగ్**



**అమీర్ పేట్, మే 21 (పీపుల్స్ న్యూస్) :** పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్‌ను తగ్గించాలని భారతీయ జనత పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పి. చరణ్ సింగ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.అనుముల రేవంత్ రెడ్డీ ప్రభుత్వం వెంటనే వ్యాట్ % తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఇటీవలి కాలంలో పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని ఇప్పటికే రెండుసార్లు రూపాయల 10 చొప్పున తగ్గించింది. పశ్చిమ ఆసియాలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం, ఈ సంఘర్షణల ప్రభావం వల్ల ప్రపంచ ముడి చమురు ధరలు అధికంగా ఉన్నాయన్నారు. సామాన్య పౌరులకు ఎంతో అవసరమైన పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ ఉపశమనం కల్పించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్‌పై 35.20% డీజిల్‌పై 27% వ్యాట్ విధిస్తోందన్నారు. ప్రపంచ ముడి చమురు ధరల అస్థిరత నుండి ప్రజలను రక్షించడానికి,ద్రవ్యోల్బణ ఒత్తిడిని తగ్గించడానికి ఈ నిర్ణయాత్మక చర్య తీసుకోబడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధించిన అధిక వ్యాట్ రేట్లు ఇంధన ధరలను అధికంగానే ఉంచుతున్నాయి. ఈ ఉపశమనాన్ని ప్రజలకు కూడా అందించడం రాష్ట్రాల బాధ్యత అన్నారు. రాష్ట్రం కేంద్రం యొక్క ప్రజాహిత విధానాన్ని అనుసరించి, ఆలస్యం చేయకుండా వ్యాట్‌ను తగ్గించాలన్నారు. దీనివల్ల వినియోగదారులకు రెట్టింపు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రవాణా ఖర్చులు తగ్గుతాయి, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమానికి, కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే విధానాలకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాల కన్నా ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ మీడియా సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎన్. బిక్షపతి గౌడ్ ,కె. దశరథ్ గౌడ్ పాల్గొన్నారు.

## తప్పిపోయిన నాలుగేళ్ల బాలికను రెండు గంటల వ్యవధిలో సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 21 (పీపుల్స్ న్యూస్) :** తప్పిపోయిన ఒక నాలుగేళ్ల చిన్నారిని కేవలం రెండు గంటల వ్యవధిలోనే సాంకేతిక పరిజ్ఞానంతో బండ్లగూడ పోలీసులు గుర్తించి, సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈ సంఘటన బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గురువారం మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో, ఒక మహిళ తన నాలుగేళ్ల కుమార్తె తప్పిపోయిందని ఆవేదనతో బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నారి తప్పిపోయిన విషయంపై బండ్లగూడ పోలీస్ ఇన్స్పెక్టర్ ఆర్. దేవేందర్ తక్షణమే స్పందించి, సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. నాగరాజ్ రెడ్డిని అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. నాగరాజ్ రెడ్డి, తమ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ రవి , పోలీస్ కానిస్టేబుల్ ముఖేష్‌లతో కలిసి ఘౌస్ నగర్‌లోని ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు అక్కడ అమర్చిన క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజలను విచారించారు. సిసి కెమెరా దృశ్యాల ఆధారంగా విచారణ వేగవంతం చేసి, మధ్యాహ్నం 03:20 గంటల సమయంలో సమీపంలోని కాలనీలో సదరు బాలికను క్షేమంగా గుర్తించారు.అనంతరం, బండ్లగూడ పోలీసులు ఆ చిన్నారిని వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల సంరక్షణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు పోలీసులు తగిన కౌన్సిలింగ్ మరియు అవగాహన కల్పించారు. చిన్నారిని అతి తక్కువ సమయంలో గుర్తించి అప్పగించిన బండ్లగూడ పోలీస్ బృందాన్ని తల్లిదండ్రులు , స్థానికులు ఎంతగానో అభినందించారు.

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ భారీ డేటా సెంటర్ ఈ ఏడాదిలోనే ప్రారంభం!




హైదరాబాద్ :అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్, హైదరబాద్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్‌ను కొన్ని నెలల్లోనే అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహక ఏర్పాట్లు చేస్తోంది. దక్షిణ భారత ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో ఈ భారీ డేటా సెంటర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ ఓ ఈవెంట్?లో వెల్లడించారు. దేశీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ అందిస్తున్న అజూర్ క్లౌడ్ సర్వీసెస్ తోపాటు, కోపైలెట్ 365 ఏఐ అసిస్టెంట్లకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ప్రపంచంలో నే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఐటీ మార్కెట్లలో ఇండియా ముందంజలో ఉంది. ఇక్కడ 100 కోట్ల మందికి పైగా ఇంటర్నెట్ సేవల వినియోగదా రులున్నారు. స్కిల్స్ ఉన్నవారి లభ్యతా కూడా అధికంగా ఉంది. ఈ నేపథ్యంలోనే గతేడాది చివరిలో మైక్రోసాఫ్ట్ రూ. 1.45 లక్షల కోట్ల భారీ పెట్టుబడి ప్లాన్‌ను ప్రకటించింది. ఇందులో అధిక మొత్తం హైదరాబాద్‌లోని డేటా సెంటర్ల విస్తరణకే పెట్టనుంది. ఇప్పటికే సంస్థకు పుణె, చెన్నై, ముంబయిలలో డేటా సెంటర్లు ఉన్నా, హైదరాబాద్‌లో నిర్మిస్తున్న డేటా సెంటర్ల సముదాయం అన్నింటికన్నా అతి పెద్ద దానిగా నిలవనుంది.మేం ఎంతో ముందున్నాం : దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టం నిబంధనల ప్రకారం వినియోగదారుల డేటాను స్థానిక సర్వర్లలోనే భద్రపరచడం అనివార్యం. ఈ నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద భారీ డేటా సెంటర్ నిబంధనల అమలుకు ఎంతో కీలకం కానుంది. గూగుల్, అమెజాన్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో తాము ఎంతో ముందున్నామని పునీత్ చందోక్ ధీమా వ్యక్తం చేశారు.మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యా ప్తంగా విడుదల చేస్తున్న పలు కీలక ఏఐ ఫీచర్ల రూపకల్పనలో ఇండియన్ ఇంజినీర్ల పాత్ర ఎంతో ఉందని చందోక్ వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లో 22,000 మందికి పైగా ఎంప్లాయిస్ పనిచేస్తున్నారని, ప్రస్తుతం మార్కెట్లో ఆర్టిఫిషియల్ నిపుణులకు డిమాండ్ విపరీతంగా పెరిగిందని చెప్పారు. సరైన ప్రతిభావంతులను ఎంచుకోవడం ఐటీకీ సవాలుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డా రు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే భారత్‌లో ఏఐ విప్లవానికి మైక్రోసాఫ్ట్ సారథ్యం వహిస్తుందని పునీత్ ఆశాభావం వ్యక్తం చేశారు.

షాద్‌నగర్ పరిసరాల్లో : హైదరాబాద్ సమీపంలోని షాద్‌నగర్ (41 ఎకరాలు), మేకగూడ (22 ఎకరాలు) చందన్‌వెల్లిలో 53 ఎకరాల స్థలంలో మైక్రోసాఫ్ట్? సంస్థ తమ డేటా సెంటర్ల సముదాయాన్ని నిర్మిస్తోంది. సమీపంలోని కొత్తూర్, నందిగామ ప్రాంతాల్లో కూడా పలు స్థలాలు కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఐటీ దిగ్గజాల అండ : దేశీయ ఐటీ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్‌తో పాటు కాగ్నిజెంట్ వంటి సంస్థలు మైక్రోసాఫ్ట్ ఏఐ సేవలను భారీ స్థాయిలో ఇప్పటికే వినియోగిస్తున్నాయి. ఈ సంస్థలు ఒక్కోటి దాదాపు 50,000 కు పైగా కోపైలెట్ లైసెన్సులను కొనుగోలు చేశాయి. దీంతో మౌలిక వసతుల అవసరం మరింతగా పెరిగింది.

# మందుబాబులకు బిగ్ షాక్.. జూన్ 2 తర్వాత మద్యం ధరల పెంపు.. కమిటీ సిఫార్సులు



హైదరాబాద్ :తెలంగాణలో మద్యం ప్రియులకు షాక్ ఇచ్చే ందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెడీ అయినట్లు తెలుస్తోంది. త్వర లోనే రాష్ట్రంలో మందు, బీర్ల ధరలు పెరగనున్నాయని సమాచారం. రాష్ట్రంలో మద్యం ధరల పెరుగుదలకు సంబంధించి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటికే సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీ తర్వాత.. అన్ని రకాల మద్యం ధరలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. మద్యం ధరలను పెంచాలని ఇప్పటికే తయారీ కంపెనీల నుంచి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.అదే సమయంలో గతంలో పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన సమయంలోనే మద్యం ధరలను పెంచాలని మద్యం తయారీ కంపెనీలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే యుద్ధం ఎఫెక్ట్ సీసాల తయారీపైనా పడటంతో.. వాటి ధరలు పెరిగాయి. ఇక మద్యం ధరలో సీసాల తయారీ ఖర్చు ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు దాదాపు రెట్టింపు కావడంతో సీసాల తయారీ ఖర్చు 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో వాటికి అనుగుణంగా ధరలను పెంచాలని కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఇక అన్ని మద్యం బ్రాండ్లపై కనీసం 10 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపడుతోంది. దీంతో సాధారణ, మీడియంధరలు కూడా భారీగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌ను కలిసిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, మే 21: కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. (గురువారం) రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌లో కేంద్ర మంత్రిని కలిసిన తుమ్మల.. మొక్కజొన్న, జొన్న పంటలను పీఎస్ఎస్ స్కీంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పీఎంఆర్‌కే వీవై-పీడీఎంసీ ఎంఐడీహెచ్‌పథకాల కింద ఉద్యానశాఖకు నిధుల కేటాయింపులు పెంచాలని వినతి చేశారు. ఈ రబీ సీజన్‌కు సంబంధించిన పొద్దుతిరుగుడు కొనుగోలు పరి మితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15, 262 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్ర మంత్రిని మంత్రి తుమ్మల కోరారు. పామా యిల్‌పై ఉన్న దిగుమతి సుంకాన్ని పెంచేలా సంబంధిత మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి చేసిన విన తులపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమగ్ర సమీక్ష నిర్వహించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

# మహిళల అణచివేతకు కుల-పితృస్వామ్య వ్యవస్థే కారణం: మీనాక్షి నటరాజన్



హైదరాబాద్, మే 21 : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షిన టరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించా రు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు.(గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు.కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..నిర్భయ ఘటన నుంచి ఇప్పటి వరకు బాధితురాలినే నిందించే ధోరణి మారలేదని మీనాక్షి నటరాజన్ విమర్శించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఫిర్యాదు నమోదవడంతో పలు ప్రశ్నలు ఎదురవుతున్నాయని తెలిపారు. కులాల ప్రకారం మహిళలను అణగదొక్కే పితృస్వామ్య వ్యవస్థ మరోసారి వెలుగులోకి వచ్చిందని ప్రస్తావించారు. కుల సమూహంలో నష్టపోయేది మహిళలేనని పెరియార్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. బాలికల దుస్తులు, పెంపకంపై విమర్శలు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. పితృస్వామ్య సమాజంలో అబ్బాయిల హింసాత్మక ప్రవర్తనను సాధారణంగా చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. నీతి సూత్రాలు మాట్లాడేవారు ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. వ్యక్తులపై నిందలు కాదని.. పితృస్వామ్యంపై పోరాటమే అవసరమని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక న్యాయం తర్వాత ఇప్పుడు లింగ న్యాయం కోసం కూడా పోరాడాలని చెప్పుకొచ్చారు. లింగ న్యాయం వర్ధిల్లాలని మీనాక్షి నటరాజన్ ఆకాంక్షించారు.

# మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారు




హైదరాబాద్ :తెలంగాణలోనే కాకుండా యావత్ దేశవ్యాప్తం గా తీవ్ర దుమారం రేపిన బండి భగీరథ్ కేసు.. ఇప్పుడు తెలంగాణ రాజకీయ పార్టీల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి కారణం అవుతోంది. ఈ కేసులో బండి భగీరథ్‌ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కాపాడుతున్నాయంటూ. బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలె బండి భగీరథ్ కేసుపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. తాజాగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కేసులో మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసులో తన కుమారుడిని తానే పోలీసులకు అప్పగించానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెబుతుండగా.. తామే అరెస్ట్ చేశామంటూ పోలీసులు ప్రకటించారు. దీంతో అసలు బండి భగీరథ్ అరెస్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ క్రమంలోనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను బండి సంజయ్ అప్పగించలేదని.. పోలీసులే అరెస్ట్ చేశారని.. క్లారిటీ ఇచ్చారు. పోక్సో కేసులో చట్ట ప్రకారమే బండి భగీరథ్ అరెస్ట్ జరిగిందని స్పష్టం చేశారు.బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసులు పద్ధతి ప్రకారం దర్యాప్తు చేస్తున్నారని ఫిర్యాదు వచ్చిన వెంటనే భగీరథ్ కేసులో చర్యలు తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భగీరథ్ లొంగిపోలేదని పోలీసులు అతడిని అరెస్టు చేశారని స్పష్టం చేశారు. తనిఖీల్లో బండి భగీరథ్ దొరికాడని పోలీసులు చెప్పారని నేను పోలీసుల మాటలనే నమ్ముతున్నానని చెప్పారు. గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన..బండి భగీరథ్?పై నమోదైన పోక్సో కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు.. జడ్జిలుగా మారిపోయి.. తీర్పులు వెలువరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోక్సో కేసులో బాధితుల పేర్లు, ఫోటోలు, వీడియోలు, ఇతర వివరాలు, కుటుంబ విషయాలు బయటికి చెప్పొద్దని, విడుదల చేయవద్దని.. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం ఆ బాలికను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అలా అవుతుందని ప్రశ్నించారు.ఇక ఈ కేసులో కేటీఆర్ తీరుపైనా సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి భగీరథ్ విషయంలో కేటీఆర్ ఒక మనిషిలా ప్రవర్తించడం లేదంటూ ఫైర్ అయ్యారు. రాజకీ యాలు కావాలంటే రాజకీయంగా కొట్లాడాలని కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి హితవు పలికారు. అంతే కానీ ఒక మైనర్‌ను అడ్డం పెట్టుకుని రాజకీ యంగా ఏదో సాధించామనే శాడిజం ఏంటని మండిపడ్డారు. కేటీఆర్ బావమరిది డ్రగ్స్ తీసుకున్నప్పుడు దొరికితే.. అతడ్ని అరెస్ట్ చేయాలని ఎందుకు డిమాండ్ చేయలేదని నిలదీశారు. ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ కోడిపందేలు నిర్వహిస్తూ దొరికిపోయాడని.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహించి.. అక్కడికి వెళ్లిన పోలీసులపై కాల్పులు జరిపారని.. అప్పుడు కేటీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. చట్టానికి గౌరవం ఇస్తామని చెప్తున్న కేటీఆర్.. వారిని ఎందుకు నిలదీశారు.ప్రభుత్వం నడుచుకు ంటుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. బండి భగీరథ్ కేసు చాలా సెన్సిటివ్ కేసని చెప్పి న రేవంత్ రెడ్డి.. ఈ కేసులోని సెక్షన్లు, అరెస్ట్, రిమాండ్, కోర్టులో ప్రభుత్వం తరఫున చేసిన వాదనల్లో ఎక్కడైనా లోపం ఉందా అని ప్రశ్నించారు. కేటీఆర్‌కు బండి సంజయ్‌కి మధ్య ఏదో పంచాయతీ ఉందని.. దాన్ని పిల్లల మీద పెట్టి..సాధించాలనుకుంటే ా అని ప్రశ్నించారు.

# ముఖ్యమంత్రిని నమ్మాలా..? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా..




హైదరాబాద్ :పోక్సో కేసు నిందితుడు బండి సాయి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారు.. రోడ్డు మధ్యలో అతన్ని కస్టడీలోకి తీసుకుని మేం అరెస్ట్ చేసినమని పోలీసులు చెప్తుంటే నేను పోలీసుల మాట నమ్మాలా..? రాజకీయ నాయకులా మాట నమ్మాలా అంటూ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేయడంపై బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించా రు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మేం బండి సాయి భగీరథ్‌ను మేం అరెస్ట్ చేశామని అంటు న్నారు. మరోవైపు నేనొక బాధ్యతాయుతమైన మంత్రిగా, రాజకీయ నాయకుడిగా నా కొడుకును నేనే నా లాయర్ల ద్వారా పోలీసులకు సరెండర్ చేశానని చాలా స్పష్టంగా బండి సంజయ్ ట్వీట్ల మీద ట్వీట్లు పెడుతున్నారు. తర్వాత నిన్న కూడా బండి సంజయ్ బీజేపీ పార్టీ ఆఫీసుకు పోయి అదే మాట చెప్పారు. కానీ సీఎం మాత్రం ఇవాళ లతీసుకొస్తుండు.. మేం బండి సాయి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం. అతడు లొంగిపోలేదు అంటున్నారు. మరి ఇప్పుడు ముఖ్యమంత్రిని నమ్మలా..? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. బండి సాయి భగీరథ్ మీద మే 8న కేసు నమోదైంది. దాని తర్వాత పోక్సో సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం. ఆ తర్వాత బండి సాయి భగరీథ్‌ను పట్టుకునేందుకు రకరకాల పోలీస్ బృందాలను ఢిల్లీకి, హైదరాబాద్‌కు, కరీంనగర్‌కు పంపించాం. అరెస్ట్ చేశామం టున్నరు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తే ఆయన చుట్టూ ఉండేవాళ్లు ఎస్ఓటీ పోలీసులుండాలి.

# క్వారీ యజమానిని బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు






**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 21 (పీపుల్స్ న్యూస్):** అక్రమంగా క్వారీలో కి ప్రవేశించి, అక్కడ పని చేసే వారిపై దుర్భషాలాడుతూ చంపుతామని బెదిరించిన వారిపై బొల్లారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...... ఖాజీపల్లి గ్రామానికి చెందిన అరికెల సురేష్, అరికెల మహేష్, కుమ్మరి జితేందర్, రమేశ్ లతో పాటు మరి కొంత మంది బిల్డ్మెట్ మెటల్ ఇసుక పరిశ్రమలోకి అక్రమంగా ప్రవేశించి క్రషర్ మిషన్ లు బంద్ చేయించారు. అలాగే అక్కడ పని చేసే వారిపై దుర్భషాలాడుతూ చంపుతామని బెదిరించారు. అంతే కాకుండ క్వారీ యజమానికి ఫోన్ చేసి , తాము ఈ మధ్యనే ఎన్నికైన నాయకులం, మాకు అందరికి ఒక కోటి రూపాయలు ఇవ్వవకపోతే క్వారీ మూసి వేస్తామని బెదిరించారు. దీంతో క్వారీ యజమాన్ని వెంకట ప్రసాద్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో పరిశ్రమలు , క్వారీ, క్రషర్ ఇతర యాజమాన్యాలకు ఇటువంటి బెదిరింపులు చేసే వారిపై పిర్యాదు ఇచ్చినచో వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని బొల్లారం సీఐ తెలిపారు.

# ఎండ దెబ్బకు అట్టుడుకుతున్న తెలంగాణ - 19 జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా టెంపరేచర్స్



హైదరాబాద్ :భానుడి సెగతో తెలంగాణ అట్టుడుకుతోంది. అధిక వేడితో కూడిన వడగాలులకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బుధవారం రాష్ట్రంలో అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5, హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో 46.4, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 46.4 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వడం కలవరపాటు పెడుతోంది. మొత్తం 33 జిల్లాల్లోనూ 40.5 డిగ్రీలకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. అత్యల్పంగా వనపర్తి జిల్లాలోని చిన్నంబావి గ్రామంలో 40.5 డిగ్రీలు ఉంది. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లిన వారు వడదెబ్బ బారిన పడుతున్నారు. బుధవారం ఒక్కరోజే ఇలా వడదెబ్బ బారిన పడి ఏకంగా 11 మంది మృతిచెందారు. వీరిలో రైతులు, ఉపాధి హామీ కూలీలే ఉండటం గమనార్హం.పలుచోట్ల పదేళ్ల రికార్డులు దాటేసి : సూర్యుడి ఉగ్రరూపంతో పలుచోట్ల గత పదేళ్ల మే నెల రికార్డులు బద్దలు అయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదేళ్ల మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు 2019 మే 24, 29, 30 తేదీల్లో 46.3 డిగ్రీలుండగా బుధవారం దానిని అధిగమించి దిలావర్‌పూ ర్‌లో 46.5 డిగ్రీలు నమోదైంది. అలాగే హనుమకొండలో గత పదేళ్ల రికార్డు 2017 మే 22, 23 తేదీల్లో 45 డిగ్రీలుంటే తాజాగా 46.4 డిగ్రీలతో ఊహించని కొత్త రికార్డు నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ జిల్లాల్లో తీవ్ర వడగాలులు, ఇతర జిల్లాల్లో వడగాలులు వీచినట్లు హైదరాబాద్? వాతావరణశాఖ తెలిపింది.సాధారణంకన్నా 6.5 డిగ్రీలకు మించి అదనంగా ఉష్ణోగ్రత నమోదైతే తీవ్ర వడగాలులు, 4.5 డిగ్రీలకు మించి అదనంగా ఉంటే వడగాలులు వీస్తున్నట్లు వాతావరణశాఖ చెబుతోంది. గురువారం నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రంలో పలుచోట్ల వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. పగలు ఎండవేడి సమయంలో బయట తిరగద్దొని ప్రజలకు సూచించింది. అలాగే ఆంధ్రప్రదేశ్?లోని పల్నాడు(గుంటూరు) జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.మరింత ముందుకు నైరుతి రుతుపవనాలు : ఎండల వేడి పెరిగినా నైరుతి రుతుపవనాల రాక ఆశాజనకంగా ఉందని వాతావరణశాఖ పేర్కొంది. రాబోయే 3, 4 రోజుల్లో తూర్పు, మధ్య బంగాళాఖాతం పేర్కొంది. మరోవైపు భూమికి 900 మీటర్ల ఎత్తులో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఉత్తర తెలంగాణ వరకూ ఉపరితల ద్రోణి ఏర్పడినట్లు తెలిపింది. దీనికారణంగా తెలంగాణలో అక్కడక్కడ గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశాలు సైతం ఉన్నట్లు వివరించింది.ఎండల ధాటికి విగతజీవులై : ఎండల ధాటికి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపురానికి చెందిన రైతు సామ లచ్చిరెడ్డి(58), కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన దివ్యాంగుడు గాజర్ల సతీష్(45), సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం ముక్కుడుదేవులపల్లికి చెందిన బోడ లింగరాజు (34), ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీ శ్రీపతి లక్ష్మి(60), కనుకుంట్ల కనకయ్య(77) మృతిచెందారు. లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన పల్లాటి భిక్షపతి(65), ములుగులో మున్సిపాలిటీ కార్మికుడిగా పనిచేస్తున్న బోడ సాంబయ్య(43), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లికి చెందిన ఉపాధిహామీ కూలీ నేరళ్ల ), రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లికి చెందిన రైతు లచ్చవ్వ(58), వేములవాడ మండలం ఆరెపల్లికి చెందిన రాజిరెడ్డి(60), ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నాయిని పొచ్చన్న(30)లు ప్రాణాలు కోల్పోయారు.

## కిరీటం మాయంపై విచారణ అందుబాటులోని లేని ట్రస్ట్ సభ్యులు ఏసీ ఆగ్రహం



**కృష్ణాజిల్లా, మే 21:** గుడివాడలోని ప్రసిద్ధ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కోటి రూపాయల విలువైన బంగారు కిరీటం మాయంపై దేవాదాయ శాఖ విచారణ చేపట్టింది. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత హుటాహుటిన ఆలయానికి చేరుకుని అర్చకుల నుంచి వివరాలు సేకరించారు. దేవస్థానం నిర్వహణ ట్రస్ట్ కార్యాలయానికి తాళాలు తెరిపించి రికార్డులు ఇవ్వాలని అడిగినట్లు సమాచారం. ట్రస్ట్ బోర్డులోని 31 మంది సభ్యులు ఎవరూ అందుబాటులో లేమంటూ ఫోన్లో సమాధానం చెప్పడంతో ఏసీ లలిత విస్మయం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకపోవడం ఏంటని ట్రస్ట్ సభ్యులపై లలిత ఆగ్రహం వ్యక్తం చేశారు.దాత కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఏసీ లలిత.. పూర్తి వివరాలు సేకరించారు. దేవాదాయ శాఖ కమిటీ పరిధిలో ట్రస్ట్ లేకపోవడంతో చర్యలు తీసుకోలేకపోతున్నామని స్పష్టం చేశారు. రికార్డులు పరిశీలించిన తర్వాతే ఏ విషయమైనా చెప్పగలమని వెల్లడించారు. బంగారు కిరీటం తాకట్టు వ్యవహారంలో ట్రస్ట్ కమిటీ సభ్యుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విచారణ ముమ్మరం చేశారు. మధ్యాహ్నంలోపు విచారణ నివేదిక అందించాల్సి ఉండటంతో ఏసీ లలిత ఆలయంలోనే వేచి ఉన్నారు. ఈ వ్యవహారంలో తాకట్టు కొట్టు వ్యాపారి పరారీలో ఉన్నాడు. తన ఖాతాకు తాకట్టు డబ్బులు జమ చేస్తేనే ఊరికి వస్తానని ట్రస్ట్ బోర్డుకు తాకట్టు వ్యాపారి సమాచారం పంపినట్లు తెలుస్తోంది.విచారణ జరుగుతున్న సమయంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆలయానికి చేరుకున్నారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు చేసిన తప్పిదంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన వల్ల గుడివాడకు చెడ్డపేరు వస్తోందని కమిటీ సభ్యులకు ఫోన్ చేసి చెప్పానని తెలిపారు. కిరీటాన్ని స్వామివారికి అలంకరించాలని భక్తుల తరఫున డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులు స్పందించకపోవడంతో కిరీటం అలంకరించే వరకు ఆలయం లోనే కూర్చుంటానని యలవర్తి స్పష్టం చేశారు. కిరీటం తాకట్టు పెట్టుకున్న బంగారు వ్యాపారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవుడి విషయంలో జరిగిన అపచారం భక్తులను కలచివేసిందని, దీనిపై ఉన్నత స్థాయికి వెళ్తానని హెచ్చరించారు. సాయంత్రంలోపు కిరీటం అలంకరించకపోతే భక్తులతో యాక్షన్ ప్లాన్లో దిగుతామని స్పష్టం చేశారు.

## వైఎస్సార్ జిల్లాలో సోలార్ కాంతులు - రూ.2,400 కోట్లతో నిర్మించిన ఎస్ఏఈఎల్



**రాయలసీమ:** ఒకప్పుడు ఫ్యాక్షన్ గడ్డగా ముద్రపడిన రాయలసీమ ఇప్పుడు ఫ్యూచర్ ఎనర్జీ కి కేరాఫ్ అడ్రస్గా మారుతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో గ్లోబల్ లీడర్గా ఎదుగుతున్న ఎస్?ఏఈఎల్ సంస్థ కడప జిల్లాలో 2 వేల 400 కోట్ల పెట్టుబడితో సోలార్ ప్లాంట్లను నిర్మించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను రేపు మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నారు.ప్రారంభించనున్న మంత్రి లోకేశ్: రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేస్తూ పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రం మరో మైలురాయిని అందుకోబోతోంది. ప్రముఖ గ్రీన్ ఎనర్జీ సంస్థ ఎస్ఏఈఎల్ సోలార్ పవర్ కంపెనీ కడప జిల్లాలో తన అనుబంధ విభాగాల ద్వారా రూ. 2,400 కోట్ల పెట్టుబడితో 2 ప్రాంతాల్లో 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను స్థాపించింది. ఈ ప్లాంట్లను కొండాపురం మండలం టి. కోడూరు గ్రామం వద్ద మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ప్రారంభించనున్నారు. వీటి ద్వారా ఏటా 87.6 కోట్ల యూనిట్ల క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి జరగనుంది. ప్రాజెక్టు ద్వారా 500 మందికి ఉపాధి అవకాశాలు: కొండాపురం మండలం టి.కోడూరు, సరిహద్దులోని అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం బొడాయిపల్లి పరిధిలో 12 వందల కోట్లతో 300 మెగావాట్ల ప్రాజెక్టును నిర్మించింది. జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలం దిగువ కలువట్ల, నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె పరిసరాల్లో కలిపి మరో 300 మెగావాట్ల ప్రాజెక్టును 12 వందల కోట్లతో ఏర్పాటు చేసింది. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్మాణం: ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఇందుకు రైతుల నుంచి రెండు చోట్లా 15 వందల 42 ఎకరాల భూములను 30 ఏళ్ల కాలపరిమితికి ఎస్?ఏఈఎల్ సంస్థ లీజుకు తీసుకుంది. ఏడాదికి ఎకరానికి 31 వేల లీజు చొప్పున రైతులకు చెల్లిస్తూ ప్రతి రెండేళ్లకోసారి 5 శాతం పెంచేలా ఒప్పందం చేసుకుంది. దీని వల్ల రైతులకు శాశ్వత ఆదాయ మార్గం లభించినట్లైంది. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఈ ప్రాజెక్టు రాబోయే 25 ఏళ్లలో దాదాపు 2 కోట్ల 16 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించనుంది. ఈ రెండు ప్లాంట్లలో అత్యాధునిక బైఫేషియల్ సోలార్ సాంకేతికతను ఉపయోగించారు. 25 ఏళ్ల పాటు క్లీన్ ఎనర్జీ సరఫరా: సాధారణ సోలార్ ప్యానళ్లు కేవలం పైభాగం నుంచే సూర్యరశ్మిని గ్రహిస్తే బైఫేషియల్ ప్యానళ్లు కింద నేలపై నుంచి పరావర్తనం అయ్యే కాంతిని కూడా గ్రహించి రెండు వైపులా విద్యుత్ను ఉత్పత్తి చేస్తాయి. దీంతో తక్కువ స్థలంలో ఎక్కువ ఉత్పాదన సాధ్యమవుతుంది. ఇక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్ను జాతీయ గ్రిడ్కు అనుసంధానించేందుకు వీలుగా ప్లాంట్ ప్రాంగణంలోనే 220/33 కేవీ పూలింగ్ సబ్స్టేషన్ను నిర్మించారు. అక్కడి నుంచి 12.8 కిలోమీటర్ల పొడవైన హై- వోల్టేజ్ ట్రాన్స్మిషన్ లైన్ ద్వారా పవర్ గ్రిడ్ కార్పొరేషన్కి చెందిన కర్నూలు-3 సబ్స్టేషన్కు అనుసంధానించారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రాబోయే 25 ఏళ్ల పాటు ఇక్కడి నుంచి గ్రిడ్కు క్లీన్ ఎనర్జీ సరఫరా కానుంది.రాష్ట్ర పురోగతికి నిదర్శనమన్న సీఎం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుచూపుతో తెచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 కింద మొదటి ప్రాజెక్ట్ ప్రారంభానికి సిద్ధమైందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. కేవలం 11 నెలల రికార్డు కాలంలో 3 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో 600 మెగావాట్ల భారీ సోలార్ ప్రాజెక్టు సిద్ధమై రేపు ప్రారంభం కానుందంటూ మంత్రి నారా లోకేశ్ ఏఐ వీడియో విడుదల చేశారు. ఏపీలో పనులు ప్రారంభించటంతో పాటు రికార్డులను తిరగరాస్తున్నామన్నారు. మంత్రి లోకేశ్ పోస్టుపై స్పందించిన సీఎం రాయలసీమలో 600 మెగావాట్ల సోలార్ నిర్మాణం రాష్ట్ర వేగానికి, నమ్మకానికి, అద్భుతమైన పనితీరుకు నిదర్శనమని అభివర్ణించారు.

## 'కార్యకర్తే అధినేత' - మహానాడు 19 తీర్మానాలకు టీడీపీ పొలిట్‌బ్యూరో ఆమోదం



**అమరావతి, మే 21 :** కార్యకర్తే అధినేత అనేది ఈ మహానాడులో ప్రతిబింబించాలని తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలకు తెలుగుదేశం ఇస్తున్న ప్రాధాన్యం మహానాడు వేదికగా అందరికీ అర్థమయ్యేలా చాటాలని సూచించారు. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా చర్చించారు.ఈ సందర్భంగా జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ వెన్నుదన్నుగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. బీసీల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం ప్రజల్లోకి స్పష్టంగా వెళ్లాలన్నారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని సీఎం ఆదేశించారు. రోజూ ఉదయం 9 గంటల నుంచే 2 రోజుల మహానాడు ప్రారంభిద్దామన్నారు.మండల స్థాయిలో నిర్వహిద్దామనే ప్రతిపాదనపైనా చర్చిద్దామని చంద్రబాబు తెలిపారు. క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. సమయపాలన పాటించాలని సూచించారు. ప్రతీ వక్తా తమకు కేటయించిన అంశంలో నిష్ణాతుడై సమయపాలన పాటిస్తూ విషయం సూటిగా చెప్పాలన్నారు. తీర్మానాలపై చంద్రబాబు పలు సూచనలు చేశారు. అలాగే 2 ఏళ్ల పాలనా విజయాలను నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణపై చర్చించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై చర్చ జరిగింది.హైబ్రిడ్ పద్ధతి?లో మహానాడు : పొదుపు చర్యల్లో భాగంగా తెలుగుదేశం మహానాడు హైబ్రిడ్ పద్ధతి?లో నిర్వహించాలని అధినేత చంద్రబాబు ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. నెల్లూరులో మూడు రోజుల పాటు జరగనున్న మహానాడు స్థానంలో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో 27, 28 తేదీల్లో ఈ కార్యక్రమన్ని నిర్వహించు కోనున్నారు. 1848 క్లస్టర్లలో స్క్రీన్లు ఏర్పాటు : 27, 28 తేదీల్లో హైబ్రిడ్ నేతలు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 1848 క్లస్టర్లలో స్క్రీన్?లను ఏర్పాటు చేసి, ఎన్టీఆర్ భవన్ నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయను న్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఫిజికల్గా, అదే విధంగా జిల్లాల నుంచి వర్చ్యువల్ విధాన ంలో మహానాడుకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయనున్నారు. పార్టీ కేంద్ర కార్యాల యంలో జరిగే మహానాడుకు ఆహ్వానితులుగా పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ, అధికార ప్రతినిధులు హాజరుకానున్నారు. అదేవిధంగా హైబ్రిడ్ మోడల్లోనూ మహానాడు : ఇక నియోజ కవర్గాల నుంచి ఆన్లైన్ విధానంలో ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఎంపీలు, కార్యకర్త లు మహానాడు కార్యక్రమంలో పాల్గొనను ండటం గమనార్హం. మొత్తం 1848 క్లస్టర్ల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు మహానాడు కు హైబ్రిడ్ పద్ధతిలో ఆయా క్లస్టర్ల నుంచి హాజరయ్యేలా విస్తృతంగా ఏర్పాట్లను చేయను న్నారు. అంతేకాకుండా తీర్మానాలు సహా ఇతర అన్ని అంశాల్లోను మహానాడు కార్యక్రమంలో ఏ విధానాలనైతే పాటిస్తారో వాటినే హైబ్రిడ్ మోడల్?లోనూ మహానాడు నిర్వహణకు నిర్ణయించడం విశేషం. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ సంక్షోభ పరిస్థితుల ప్రభావం దేశవ్యాప్తంగా కనిపిస్తున్న వేళ, ప్రధాని ఇచ్చిన పొదుపు పిలుపు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణపై పార్టీ అంతర్గతంగా మంత్రి లోకేశ్ అధ్యక్షతన కీలక చర్చ జరగగా, మహానాడు హైబ్రిడ్?లో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించారు.

## దళిత డ్రైవర్ హత్య కేసు.. రాజమండ్రి కోర్టులో రెండో రోజు విచారణ



**రాజమండ్రి, మే 21:** దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో రాజమండ్రి ప్రత్యేక కోర్టులో రెండో రోజు విచారణ కొనసా గుతోంది. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు (గుర వారం) కోర్టుకు హాజరయ్యారు. వైసీపీ ఎమ్మెల్సీ కేసులో (బుధవారం) నుంచి సాక్షుల విచారణ జరుగుతోంది. నిన్న డ్రైవర్ సుబ్రహ్మ ణ్యం తల్లి నూకరత్నం కోర్టుకు హాజరయ్యారు. ఈరోజు సుబ్ర హ్మణ్యం తండ్రి, సోదరులను న్యాయమూర్తి విచారించనున్నారు. సాక్షుల విచారణ మే 26 వరకు కొనసాగనుంది.నిన్నటి(మే 20) విచారణ తర్వాత స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు డీహైడ్రేషన్తో అస్వస్థతకు గురయ్యారు. ఈరోజు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సుబ్బారావు.. కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు ప్రస్తుతం రాజమండ్రి ప్రత్యేక కోర్టులో విచారణ కొనసాగుతోంది. సాక్షుల విచారణ పూర్తి అయిన అనంతరం తదుపరి విచారణ ఎలా ఉండబోతుందనే ఆసక్తి నెలకొంది.

## ముగిసిన వైసీపీ నేత నిత్యానంద రెడ్డి పోలీస్ కస్టడీ



**కడప, మే 21:** వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి రెండు రోజుల పోలీస్ కస్టడీ ముగిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న నిత్యానంద రెడ్డిని రెండు రోజుల పాటు చిన్నచౌక్ పోలీసులు విచారించారు. కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ నేతను కోర్టు అనుమతితో పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పెద్ద దస్తగిరి హత్య కేసులో నిందితుల వాంగ్మూలం మేరకు వైసీపీ నేతను విచారించారు. హత్య తర్వాత నిందితులు పారిపోయేందుకు మాజీ డిప్యూటీ మేయ ర్ సహకరించారనే కోణంలోనూ విచారణ జరిగిన ట్లు తెలుస్తోంది.పెద్ద దస్తగిరి, నిత్యానం ద రెడ్డి మధ్య భూ లావాదేవీలపై విచారిం చినట్లు సమాచారం. దస్తగిరి హత్య వెనుక మరికొందరి పాత్ర ఉన్నట్లు పోలీసుల విచా రణలో బయట పడినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం మొబైల్ కోర్టు జడ్జి ముందు నిత్యా నంద రెడ్డిని ప్రవేశపెట్టిన పోలీసులు.. అనం తరం కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

## 'జగన్‌కు అప్పుడే చెప్పినా వినలేదు.. జనసేనలో పదవులు అడగడానికి నాకు ఏం అర్హత ఉంది



**అమరావతి, మే 21 :** వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయడం జగన్ వల్ల కావడం లేదన్నారు మాజీ మంత్రి, జనసేన పార్టీ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి . జగన్ అనా లోచిత నిర్ణయాలు, మొండి వైఖరితో పార్టీని, రాష్ట్రాన్ని దెబ్బతీశారని ఘాటు వ్యాఖ్యలు చేశా రు. జగన్ నాయకత్వ లోపం, ఒంటెద్దు పోక డల కారణంగానే నేతలు, ప్రజలు పార్టీకి దూర మయ్యారన్నారు. పార్టీని అభివృద్ధి చేయడం జగన్‌కి చేతకాదంటూ ఎద్దేవా చేశారు. జగన్ తీసుకున్న కొన్ని మూర్ఖపు నిర్ణయాల కారణ ంగానే 2024 ఎన్నికల్లో తాను ఓడిపో యానన్నారు. తాను ఓడిపోవడానికి వ్యక్తిగత మైన అంశాలు కారణం కాదన్నారు. గత ప్రభుత్వంలో జగన్ సీఎంగా బటన్లు నొక్కారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. హయాంలో గుంటూరు నాగార్జున యూనివ ర్శిటీ దగ్గర రాజధానిని ఏర్పాటు చేస్తే బావుం టుందని జగన్‌కు చెప్పానని.. కానీ ఆయన పట్టించుకోలేదన్నారు బాలినేని శ్రీనివాసరెడ్డి. తాను రాజధాని విషయంలో సజ్జలకు కూడా సూచనలు చేశానని.. ఎవరూ పట్టించుకోలేద న్నారు. మరోసారి జగన్ మావిగన్ పేరుతో మరోసారి మూర్ఖత్వపు నిర్ణయం తీసుకుంటు న్నారన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్ర రాజధాని మావిగన్ అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. తన కుమారుడు బాలినేని ప్రణీత్ ఎప్పటి నుంచో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారని చెప్పుకొచ్చారు. తాను ఎన్నికల తర్వాత జనసేన పార్టీలో చేరానని.. కాబట్టి తనకు పదవులు అడగడానికి అర్హత లేదన్నారు బాలినేని శ్రీనివాస రెడ్డి. పెట్రోల్ ధరలు పెరగడానికి కూటమి కారణం అన్నట్లు వైఎస్సార్‌సీపీ ధర్నా చేసిందని.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేది అంటూ ప్రశ్నించారు బాలినేని. గతంలో సోనియా గాంధీని జగన్ ఎదురించి పార్టీ పెట్టారని అందరూ పొగిడారని.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడానికి జగన్‌కు ధైర్యం లేదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కుటుంబాల గురించి విమర్శించిన సమయంలో 30మంది ఎమ్మెల్యేల సమక్షంలో ఖండించానన్నారు. అప్పుడే జగన్ పార్టీ నేతల్ని కంట్రోల్ చేసి ఉంటే బావుండేదన్నారు.. అసలు జగన్‌కు క్రెడిబులిటీ లేదన్నారు. తాను ఎప్పుడూ పాలసీలపై మాట్లాడతానని.. ఎప్పుడూ ఎవరి గురించి వ్యక్తిగతంగా మాట్లాడలేదన్నారు.

## ఏపీలో భారీ పెట్టుబడుల దిశగా అడుగులు




**అమరావతి, మే 21 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పెట్టుబడులు, పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతి పై కీలక సమీక్షా సమావేశం (గురువారం) సచివాలయంలో జరిగింది. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు, అలాగే ఎస్ఐపీబీ ద్వారా ఆమోదం పొందిన ప్రాజెక్టుల అమలుపై మంత్రుల కమిటీతో సీఎం సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల కమిటీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబుకి వివరాలు అందించింది. ఇప్పటివరకు ఎస్ఐపీబీ ద్వారా రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో మొత్తం 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు సీఎం వెల్లడించారు.పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి..రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల్లో ఇప్పటికే 114 ప్రాజెక్టులు గ్రౌండింగ్ దశకు చేరుకున్నాయని, వాటి ద్వారా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని లోకేశ్ వివరించారు. పెట్టుబడిదారులతో కుదిరిన ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలకు సంబంధించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని, అవసరమైన భూ కేటాయింపులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ దశకు చేరి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలి.రాష్ట్రానికి పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, అవి వేగంగా అమలై యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. ముందుకు సాగుతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్‌తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులతో పెరిగిన భక్తుల రద్దీ.. తిరుమలలో ఒక్కరోజే 86 వేల మంది భక్తుల దర్శనం



**తిరుమల :** తిరుమల () లో అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవుల కారణంగా గత నాలుగు రోజుల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా అలిపిరి మెట్ల వద్ద నుంచి కాలినడకన తిరుమలకు చేరుకుం టున్నారు. బుధవారం రికార్డు స్థాయిలో 86,315 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 44,107 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. తిరుమలలో 31 కంపార్టుమెంట్లు నిండిపోయి గోగర్భం డ్యాం వరకు భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల నుంచి 30 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.94 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు.

# తమిళనాడులో 59 ఏళ్ల తర్వాత మంత్రివర్గంలోకి కాంగ్రెస్

**చెన్నై:** తమిళనాడు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. దాదాపు 59 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ తమిళనాడు ప్రభుత్వంలో భాగస్వామి కాబోతోంది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు గురువారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ అధికారికంగా వెల్లడించారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత కే రాజేశ్ కుమార్, మరో ఎమ్మెల్యే పి విశ్వనాథన్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు చెప్పారు. దశాబ్ద కాలానికి పైగా కాంగ్రెస్ డీఎంకేలో బలమైన మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ఎప్పుడూ ప్రభుత్వంలో భాగస్వామ్యం దక్కలేదు. అయితే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి సీఎంగా పగ్గాలు చేపట్టిన విజయ్ కాంగ్రెస్‌కు రెండు మంత్రి పదవులు ఇచ్చారు. దీంతో 1967 తర్వాత మళ్లీ కాంగ్రెస్ తమిళనాడు కేబినెట్‌లో అడుగుపెట్టబోతోంది. మేలూరు(మదురై) నియోజకవర్గం నుంచి గెలిచిన పి. విశ్వనాథన్, కన్యాకుమారి జిల్లాలోని కిల్లియూర్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అడ్వొకేట్ రాజేశ్ కుమార్‌కు



మంత్రిపదవులు దక్కనున్నాయి. రాజేశ్? కుమార్ గత కొంతకాలంగా కాంగ్రెస్‌కు అధికారంలో వాటా ఇవ్వాలని బహిరంగంగానే డిమాండ్ చేస్తూ వచ్చారు. గత ఏడాదే తమిళనాడులో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.' ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తారని ఆశిస్తున్నా'మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రావడంపై వేణుగోపాల్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో రాజేశ్? కుమార్, పి. విశ్వనాథన్ గురువారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తమిళనాడు ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారు పనిచేస్తారని విశ్వసిస్తున్నాం. రాహుల్ గాంధీ ప్రతిపాదించిన ప్రజాహిత పరిపాలన లక్ష్యాలను వారు ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నా" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, టీవీకే సీనియర్ నేత, పబ్లిక్ వర్క్స్, క్రీడాశాఖ మంత్రి ఆధవ్ అర్జున కాంగ్రెస్, వీసీకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) పార్టీలను ప్రభుత్వంలో చేరాలని కోరారు. ఇది ముఖ్యమంత్రి విజయ్ ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం కాని కాంగ్రెస్‌ఇక, తమిళనాడు రాజకీయాల్లో ఈ పరిణామానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఎందుకంటే, 1967లో డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కాలేదు. 1952 నుంచి 1967 వరకు అప్పటి మద్రాస్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగింది. సి. రాజగోపాలాచారి, కె. కామరాజ్, ఎం. భక్తవత్సలం ముఖ్యమంత్రులు గా పనిచేశారు. అయితే, 1967లో డీఎంకే ఘనవిజయం సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో ద్రావిడ పార్టీల ఆధిపత్యం కొనసాగింది. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ డీఎంకే, ఏఐఏడీఎంకేతో పొత్తులు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వంలో మాత్రం భాగస్వామ్యం కాలేదు. ప్రత్యేకంగా 2006-11 మధ్య డీఎంకే ప్రభుత్వంలో కాంగ్రెస్ అధికార భాగస్వామ్యం కోరినా ఫలితం లేకపోయింది.మే 4న విడుదలైన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాలు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్, కమ్యూ నిస్టు పార్టీలు, వీసీకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్? వంటి పలు పార్టీల శాసన సభ్యుల మద్దతు ఇవ్వడంతో ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆర్లేకర్ ఆహ్వానించారు. దీనితో టీవీకే నేత విజయ్? ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం చెన్నైలోని నెహ్రూ ఇండి రో స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు 9 మంది మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసినవారిలో ఉన్నారు.

# కేజీ బేసిన్ గ్యాస్ వివాదం.. రిలయన్స్‌కు సుప్రీంకోర్టులో షాక్

**ఢిల్లీ, మే 21 :** దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.12,800 కోట్ల విలువైన ఈ భారీ సహజ వాయువు వివాదంపై విచారణను నిలిపివేయాలన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతుందని స్పష్టమైంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై స్పష్టమైన వ్యాఖ్యలు చేయడం దేశ కార్పొరేట్, ఆయిల్, గ్యాస్ రంగాల్లో పెద్ద చర్చకు దారితీసింది. కేంద్రప్రభుత్వంతో మధ్యవర్తిత్వా నికి సిద్ధమని రిలయన్స్ ఇండస్ట్రీస్ తెలిపింది. ఈ చర్చల ద్వారా సమస్యను పరిష్కరిం చుకుంటామని కోర్టుకు రిలయన్స్ లాయర్లు తెలిపారు. సామరస్యపూర్వక పరిష్కారానికి వస్తేనే ఈ కేసు మూసివేస్తామని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ కేసు విచారణ నిలిపివేతపై కేంద్రప్రభుత్వం, అభ్యంతరం వ్యక్తం చేశాయి. భూగర్భం నుంచి



రిలయన్స్ బ్లాక్‌లోకి సహజ వాయువు తరలింపుపై సుదీర్ఘ వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ాచీ+జ గ్యాస్‌ను రిలయన్స్ అక్రమంగా వెలికితీసి ంచంటూ గతంలో కేంద్రం నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. కేంద్రం రికవరీ నోటీ సులను సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు గతంలో తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ముకేశ్ అంబానీ సంస్థ ఆశ్రయించింది. ఈ కేసు ఫలితంపై ఆయిల్, కార్పొరేట్ రంగంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# జార్ఖండ్‌లో 27 మంది మావోయిస్టులు లొంగుబాటు




**జార్ఖండ్:** భారీ సంఖ్యలో మావోయిస్టులు (లొంగిపోయారు. ఆ రాష్ట్ర డీజీపీ తదాషా మిశ్రా సమక్షంలో లొంగిపోయారు. మొత్తం 27 మంది మావోలు జార్ఖండ్ పోలీసు సీనియర్ అధికారుల ఎదుట ఆయుధాలతో లొంగిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇది జార్ఖండ్ చరిత్రలోనే రికార్డు. వీరిలో చాలా మంది మోస్ట్ వాంటెడ్ ) మావోయిస్టులు కూడా ఉన్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ నవజీవన్‌కు ప్రభావితమై వీరు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు వెల్లడించారు. 2026లో రాష్ట్రంలో 22 మంది మావోయి స్టులను మట్టుబెట్టగా.. 44 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 29 మంది లొంగిపోయారన్నారు. మిగిలినవారు జనజీవన స్రవంతిలోకి చేరినట్లు పేర్కొన్నారు. ఇవాళ లొంగిపోయిన 27 మందికి పునరావాసం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు పార్టీ చివరి యాక్టివ్ పోలిట్ బ్యూరో సభ్యుడు మిశ్ర్ బస్త్ర అలియాస్ సాగర్‌జీ కూడా ఉండే అవకాశం ఉందని తొలుత మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే ఇప్పటివరకు అధికారుల నుంచి వెలువడిన ప్రకటనలో మాత్రం ఆయన పేరు ప్రస్తావన లేదు. తాజాగా లొంగిపోయిన వారిలో ఆయన సన్నిహిత బృందంలోని టాప్ కమాండర్‌లు, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది.

# పహల్గాం దాడి మొత్తం పాకిస్థాన్‌లోనే కుట్రపూర్వకంగా ప్రణాళిక

**జమ్ముకశ్మీర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో 2025 ఏప్రిల్‌లో జరిగిన ఘోర ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్థాన్ కేంద్రంగా నడిచిన భారీ కుట్ర వెలుగులోకి వచ్చింది. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) హ్యాండ్లర్లు పాకిస్థాన్ నుంచి ఈ దాడిని నడిపినట్లు ఎన్ఐఏ పేర్కొంది. అలాగే ఫాల్స్? ఫ్లాగ్? ప్రచారాన్ని కూడా పాక్ నుంచే నడిపినట్లు ఎన్?ఐఏ వెల్లడించిందిపాక్ ఐపీ అడ్రస్‌ల గుర్తింపు- 'ఫాల్స్ ఫ్లాగ్' ప్రచారం బట్టబయలుది రెసిస్టెన్స్ ఫ్రంట్ హ్యాండ్లర్లు పాక్? నుంచి ఈ ఉగ్రదాడికి వ్యూహ రచన చేసినట్లు ఎన్?ఐఏ తెలిపింది. దాడి జరిగిన వెంటనే కశ్మీర్ ఫైట్ అనే టెలిగ్రామ్ ఛానల్ ద్వారా ది రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత స్వీకరించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. అయితే అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు రావడం, ఐరాస భద్రతామండలి దాడిని ఖండించడంతో టీఆర్ఎఫ్ వెనక్కి తగ్గి తమ ఛానల్ హ్యాక్ అయిందని చెప్పినట్లు వెల్లడించింది. ఎన్ఐఏ సాంకేతిక దర్యాప్తులో 'కశ్మీర్ ఫైట్' ఛానల్ పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూంఖ్వా రాష్ట్రంలోని బట్టాగ్రామ్ ప్రాంతం నుంచి నడిచినట్లు తేలింది. 'ది రెసిస్టెంట్ ఫ్రంట్- అఫీషియల్'



అనే మరో ఛానల్ రావల్పిండి నుంచి నిర్వహించినట్లు గుర్తించింది. దాడిని భారత్ చేసిందన్న తప్పుడు ప్రచారాన్ని ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు పాక్ ప్రణాళికాబద్ధంగా నడిపిందని ఎన్ఐఏ పేర్కొంది.పాక్‌లో కొనుగోలు చేసిన ఫోన్లుఇక ఆపరేషన్ మహాదేవ్‌లో హతమన ఉగ్రవాదులు వద్ద లభించిన రెండు మొబైల్ ఫోన్లపై విచారణ జరిపినట్లు ఎన్ఐఏ తెలిపింది. ఆ ఫోన్లు పాకిస్థాన్‌లో కొనుగోలు చేసినవేనని దర్యాప్తులో తేలినట్లు వెల్లడించింది. ఒక ఫోన్ లాహోర్‌లోని క్వైద్-ఎ-ఆజమ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ చిరునామాకు ఆన్‌లైన్‌లో, మరో ఫోన్ కరాచీలోని షహ్రా ప్రాంతంలో కొనుగోలు చేసినట్లు గుర్తించింది.దాడికి ముందు రెక్కీది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందిన ఉగ్రవాది సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్ అలియాస్ లంగ్డా ఈ కుట్ర వెనక ప్రధాన సూత్రధారిగా ఎన్ఐఏ పేర్కొంది. పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఉండి అతడు పహల్గామ్‌లోని ఉగ్రవాదుల కు నేరుగా ఆదేశాలు ఇచ్చాడని వెల్లడించింది. ఏప్రిల్ 15, 16 తేదీల్లో ఫైజల్ జాట్ ఎలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ ఎలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్గానీ అనే ముగ్గురు ఉగ్రవాదులను సాజిద్ జట్ బైసరన్ లోయ ప్రాంతానికి పంపినట్లు ఛార్జ్‌షీట్ పేర్కొంది. అక్కడ భద్రతా ఏర్పాట్లు, పర్యాటకుల కదలికలపై వారు నిఘా పెట్టినట్లు తెలిపింది. దాడి జరిగిన రోజున కూడా సాజిద్ లాహోర్ నుంచే ఉగ్రవాదులతో నిరంతర సంప్రపర్వేజ్, బషీర్ అహ్మద్ అనే ఇద్దరు వ్యక్తులు దింపులు కొనసాగించినట్లు ఎన్ఐఏ తెలిపింది. వారికి రియల్ టైమ్ కోఆర్డినేట్లు, ప్రదేశాల సమాచారం, తప్పించుకునే మార్గాలపై సూచనలు ఇచ్చినట్లు పేర్కొంది. స్థానికంగా పర్వేజ్, బషీర్ అహ్మద్ అనే ఇద్దరు వ్యక్తులు ఉగ్రవాదులకు సహకరించినట్లు వెల్లడించింది. సాజిద్ జట్‌పై రూ.10 లక్షల రివార్డ్‌ఉంలో అత్యంత వాంఛనీయ ఉగ్రవాదుల్లో ఒకడిగా భావిస్తున్న సాజిద్ జట్‌ను పట్టిచ్చే వారికి రూ.10 లక్షల బహుమతి ప్రకటించినట్లు ఎన్ఐఏ వెల్లడించింది. అతడు 2005లో జమ్ముకశ్మీర్‌లోకి చొరబడ్డాడని ఎన్ఐఏ తెలిపింది. 2005 నుంచి 2007 వరకు కుల్గామ్ ప్రాంతంలో నివసించి స్థానిక మహిళను వివాహం చేసుకున్నాడని వెల్లడించింది. తర్వాత తిరిగి పాకిస్థాన్‌కు వెళ్లినా, దక్షిణ కశ్మీర్‌లో ఓవర్‌గ్రౌండ్ వర్కర్ల నెట్‌వర్క్‌ను నిర్మించి అనేక ఉగ్రదాడులకు పాల్పడ్డాడని పేర్కొంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం లష్కరే తోయిబా స్థానిక ప్రాక్సీగా ది రెసిస్టెన్స్ ఫ్రంట్?ను ఏర్పాటు చేయడంలో సాజిద్ కీలక పాత్ర పోషించాడని ఎన్ఐఏ తెలిపింది. డ్రోన్ల ద్వారా ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా కూడా నిర్వహించాడని ఆరోపించింది. దాడికి ముందు ఉగ్రవాదులు ఆశ్రయం పొందిన ప్రాంతానికి చెందిన ఓ సాక్షి వాంగ్మూలాన్ని కూడా ఎన్ఐఏ నమోదు చేసింది. ఉగ్రవాదులు ఉర్దూలో పంజాబీ యాసతో మాట్లాడారని, జట్ అలియాస్ అలీ పేరును ప్రస్తావించారని సాక్షి తెలిపినట్లు పేర్కొంది. అమర్‌నాథ్ యాత్ర, భద్రతా శిబిరాలు, సైనికుల కదలికలపై వారు చర్చించినట్లు వెల్లడించింది.

# ఇటలీ పర్యటనలో మోదీకి ఘన సత్కారం అగ్రికోలా మెడల్‌తో గౌరవం

**న్యూ ఢిల్లీ :** ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ () ప్రధాన కార్యాలయం వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిష్ఠాత్మక అగ్రికోలా మెడల్-2026 ప్రదానం చేశారు. ఇటలీ రాజధాని రోమ్‌లో జరిగిన కార్యక్రమంలో ఫీూూ డైరెక్టర్ జనరల్ క్యూ డాంగ్యూ ఈ అవార్డును ప్రధానికి అందజేశారు. భారతదేశం ఆహార భద్రత, స్థిరమైన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి దిశగా చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ గౌరవాన్ని దేశ రైతులు, పశుపోషకులు, మత్స్యకారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలకు అంకితం చేస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు.భారతదేశంలో వ్యవసాయం కేవలం పంటల ఉత్పత్తి మాత్రమే కాదని, అది భూమాతతో ఉన్న పవిత్ర బంధమని మోదీ తన ప్రసం గంలో చెప్పారు. "భారతీయ సంస్కృతిలో భూమిని తల్లిగా భావిస్తారు. రైతును భూమిపుత్రుడిగా గౌరవిస్తారు. వేల ఏళ్ల సంప్రదాయం నేటి వ్యవసాయ విధానాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తోంది" అని తెలిపారు. శాస్త్రసాంకేతికత ఆధారంగా వ్యవసాయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మార్చుతున్నామని ఆయన వివరించారు.పోషక విలువలపై శాస్త్రీయ సలహాలుపర్ డ్రాప్ మోర్ క్రాప్, మైక్రో ఇరిగేషన్, ప్రిసిషన్ ఫార్మింగ్ వంటి




కార్యక్రమాల ద్వారా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సాయిల్ హెల్త్ కార్డుల ద్వారా రైతులకు నేల పరీక్షలు, పోషక విలువలపై శాస్త్రీయ సలహాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అగ్రిస్టాక్, ఆధారిత సలహా వ్యవస్థలు, డ్రోన్లు, రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ వంటి పద్ధతులు భారత వ్యవసాయాన్ని డేటా ఆధారితంగా మారుస్తున్నాయని వెల్లడించారు.గత పదేళ్లలో దేశంలో దాదాపు 3,000 వాతావరణ అనుకూల పంట రకాలను అభివృద్ధి చేసినట్లు మోదీ తెలిపారు. రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గిస్తూ జీవ వైవిధ్యాన్ని పెంచే దిశగా భారత్ పనిచేస్తోందన్నారు. "ఎక్కువ ఉత్పత్తి చేయడం మాత్రమే కాదు. మెరుగైన ఉత్పత్తి చేయడమే భవిష్యత్ వ్యవసాయం లక్ష్యం" అని చెప్పారు. భారత వ్యవసాయ ఎగుమతులు 2020లో 35 బిలియన్ డాలర్లుగా ఉండగా.. గత ఏడాది 51 బిలియన్ డాలర్లను దాటాయని ప్రధాని వెల్లడించారు. ప్రపంచ వ్యవసాయ భూమిలో భారత్ వాటా కేవలం 2.5 శాతమే అయినప్పటికీ ప్రపంచ జనాభాలో 18 శాతం మంది భారత్‌లో నివసిస్తున్నారని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా భారత్ ఆహార భద్రతలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మోదీ కృషి ప్రపంచానికి ఆదర్శంమిల్లెట్స్ ప్రచారంలో ఫీూూతో కలిసి భారత్ చేసిన పని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. చిరుధాన్యాలు తక్కువ నీటితో పండుతాయని, రసాయన ఎరువులు అవసరం లేకుండా పర్యావరణానికి మేలు చేస్తాయని చెప్పారు. చిన్న రైతులకు ఇవి ఎంతో ఉపయోగకరమని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఫీూూ డైరెక్టర్ జనరల్ క్యూ డాంగ్యూ మాట్లాడుతూ, "ఆహార భద్రత కోసం మోదీ చేస్తున్న కృషి ప్రపంచానికి ఆదర్శం. భారత గ్రామీణ ప్రజలకు ఆశాకిరణంగా ఆయన నిలిచారు" అని కొనియాడారు. గత 30 ఏళ్లలో ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన తొలి భారత ప్రధానమంత్రి మోదీయే కావడం విశేషం.ఇటలీ పర్యటన సందర్భంగా భారత్-ఇటలీ సంబంధాలు కూడా మరింత బలపడ్డాయి. రెండు దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాలను స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ స్థాయికి తీసుకెళ్లాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ తెలిపిన వివరాల ప్రకారం, 2027ను భారత్-ఇటలీ సాంస్కృతిక సంవత్సరంగా జరుపుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి. దీంతో పర్యాటకం, సంస్కృతి రంగాల్లో పరస్పర సహకారం పెరగనుంది. గుజరాత్‌లోని లోథల్‌లో అభివృద్ధి చేస్తున్న నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్‌లో ఇటలీ భాగస్వామ్యం కోసం ఒప్పందం కుదిరింది. మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ (×వీజుజ) అమలుపై కూడా రెండు దేశాలు కట్టుబాటును పునరుద్ఘాటించాయి. ఉగ్రవాద నిరోధక చర్యలు, అక్రమ వలసలు, మానవ అక్రమ రవాణాపై సంయుక్తంగా పనిచేయాలని నిర్ణయించాయి.


# కాంగ్రెస్, బీజేపీలను దాటేసిన 'కాక్రోచ్ జనతా పార్టీ'!

**న్యూ ఢిల్లీ :** భారతదేశ సోషల్ మీడియా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక వినూత్న డిజిటల్ విప్లవం నడుస్తోంది. కేవలం ఒక కామెంట్ వలన ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ అనే రాజకీయ ఉద్యమం, కేవలం నాలుగైదు రోజు ల్లోనే కాంగ్రెస్, బీజేపీ వంటి దేశంలోని అతి పెద్ద అధికారిక రాజకీయ పార్టీల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీకి సుమారు 8.7 మిలి యన్ల ఫాలోవర్లు ఉండగా, కాంగ్రెస్‌కి 13.2 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. అయితే ఈ రెండింటిని దాటేసి 13.6 మిలియన్ ఫాలోవర్లతో దూసుకుపోతోంది ఈ కాక్రోచ్ జనతా పార్టీఇటీవల ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగాలు లేక సమాజంలో సరైన స్థానం దొరకని కొందరు యువకులు సోమరిపోతులుగా, బొద్దింకలుగా, సమాజ పరాన్నజీవులుగా మారిపోతున్నారని, వారంతా జర్నలిస్టులు, ఆర్టీఐ కార్యకర్తలు, సోషల్ మీడియా ముసుగులో వ్యవస్థలపై దాడులు చేస్తున్నారంటూ కామెంట్లు చేశాడు. అయితే దేశంలో




పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి, రుపాయి పతనం, ఇంధన ధరలు, పేపర్ లీకేజీల సమస్యలతో ఇప్పటికే తీవ్ర అసంతృప్తితో ఉన్న యువతకు ఈ వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. ఇక వ్యవస్థ తమను బొద్దింకలుగా చూస్తే, ఆ బొద్దింకలన్నీ ఏకమైతే ఎలా ఉంటుందో చూపిస్తామంటూ అభిజీత్ దిప్కే అనే వ్యక్తి ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ'ని స్థాపించాడు. దీంతో ఈ పార్టీని స్థాపించి సోషల్ మీడియాలో జాయిన్ అయితే కొద్ది గంటల్లోనే ఈ పార్టీకి విపరీతమైన మద్దతు లభించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు, ఎక్స్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియాలలో ఈ పార్టీకి దూసుకుపోతుంది.

# వృద్ధుల నుంచి దోపిడీ.. అమెరికాలో భారత కాల్‌సెంటర్ మూసివేత



**న్యూ ఢిల్లీ :** భారత్ కేంద్రంగా పనిచేస్తూ వృద్ధులను మోసం చేస్తున్న ఓ కాల్‌సెంటర్ కార్యకలాపాలను అమెరికాలో మూసివేయించారు. వందల మంది వృద్ధుల నుంచి మిలియన్ల కొద్దీ డాలర్లలో ఆ కాల్‌సెంటర్ దోచుకొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఏళ్లతరబడి దర్యాప్తు నిర్వహించిన ఎఫ్‌బీఐ ).. ఐదుగురు టెలీమార్కెటింగ్ మోసగాళ్లపై దర్యాప్తు చేసి నేరాలను నిరూపించింది. ఈ మేరకు బుధవారం సోషల్ మీడియా లో బోస్టన్‌లోని ఎఫ్‌బీఐ విభాగం ఈ విషయాన్ని ప్రకటించింది.మియామీకి చెందిన ఆడమ్ యంగ్, లాస్ వేగాస్‌కు చెందిన హారిసన్ గెవిర్జ్ టెలీకమ్యూనికేషన్ సంబంధిత సేవలను అందించే ఓ కంపెనీని నడుపుతున్నారు. ఆ కంపెనీ కాల్ రూటింగ్, టెలిఫోన్ నంబర్స్, కాల్ ట్రాకింగ్, కాల్ ఫార్వర్డ్ సర్వీసులు అందించేది. ఆ సంస్థలో మోసాలు జరుగుతున్నట్లు యంగ్, హారిసన్‌లకు కూడా తెలుసు. ఈ మోసాలపై 2020లో దర్యాప్తు ప్రారంభమవగా ఐదుగురు భారతీయుల పేర్లు బయటకు వచ్చాయి.

# మోదీ టోఫీలు పంచే పనిలో బిజీగా ఉన్నారు

**న్యూ ఢిల్లీ :** భారత ఆర్థిక వ్యవస్థ దుస్థితిపై కాంగ్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ద్రవ్యోల్బణం, పెట్టు బడులు, సరఫరా గొలుసులను సరిగ్గా నిర్వ హించలేకపోయిందని ఆరోపించింది. ప్రధాని నరేంద్ర మోదీ 'జ్ఞానేశ్‌తో ఎన్నికలను నిర్వహిస్తున్నారని', కానీ ఆర్థిక వ్యవస్థపై 'కొత్త జ్ఞానం' అవసరమని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్ 'ఎక్స్'లో ప్రకటన చేశారు. భారత ఆర్థిక వ్యవస్థపై సెంటిమెంట్ ఎంతగా దిగజారిందంటే, మోదీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే నిపుణులు కూడా ఇప్పుడు బహిరంగంగా



ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇటలీ పర్యటన సందర్భంగా జరిగిన 'మెలోడీ' టాఫీ ఘటనపై కూడా ఆయన ప్రధానిని విమర్శించారు. ప్రధానమంత్రి టోఫీలు పంచే పనిలో బిజీగా ఉండి, ప్రజలకు నీతిబోధలు చేస్తున్నారని అన్నారు."ద్రవ్యోల్బణం అంచనాలు బాగా పెరిగాయి. అటు వృద్ధి అంచనాలు గణనీయంగా తగ్గాయి. ఎఫ్‌డీఐలు తగ్గిపోతూనే ఉన్నాయి. సప్లై చైన్‌లను ఎంతో దారుణంగా నిర్వహించారు. ఇప్పుడు వినియోగదారులనే తమ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రధానమంత్రి ఇప్పుడు బహిరంగంగా కోరారు. అయితే, ఈ ఆందోళనల్లో కొత్తదనం ఏమీ లేదు. చాలా రోజుల నుంచే కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాటిలో మందకొడిగా ఉన్న పెట్టుబడి వాతావరణమే అత్యంత ముఖ్యమైనది. దేశంలో ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోంది. ఆర్థిక విధాన రూపకల్పనలో సమూలమైన మార్పు అవసరం. కానీ మోదీ ప్రభుత్వానికి ఎప్పటిలాగే తమను తాము ప్రశంసించుకోవడం తప్ప వేరే ఆలోచనలు లేకుండా పోయాయి. ప్రధాని మోదీ జ్ఞానేష్ సాయంతో ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కానీ ఆర్థిక వ్యవస్థపై తక్షణమే కొత్త జ్ఞానం అవసరం."

# రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా..?



రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగిందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్‌ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

**• విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత**



**న్యూఢిల్లీ,మే21:** ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపుర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు.

నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

**• ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం**



**న్యూఢిల్లీ,మే21:** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది.ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. కాంగోతో పాటు ఉగాండా, కెన్యా వంటి పొరుగు దేశాలకు కూడా వైరస్ వ్యాపించినట్లు సమాచారం. వందలాది మంది అనుమానిత లక్షణాలతో వైద్య పర్యవేక్షణలో ఉన్నారు.

## భద్రతా మండలిలో మరోమారు పాక్ దుర్నీతి

**• గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి**

**• నరమేథం చేసే పాక్‌కు మాట్లాడే హక్కులేదని విమర్శలు**

**న్యూఢిల్లీ,మే21:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది.సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భం గా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్ పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు.

## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

**భారీగా పెరిగిన సైనిక వ్యయం**

**సుమారు రూ.2.4 లక్షల కోట్లు**

**చేరినట్లు అంచనా**



**వాషింగ్టన్,మే21:** ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది.ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ÷ట్రైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷ట్రైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యూ రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు, ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్ట్స్ ఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

## గురు గ్రహ దోష నివారణకు శక్తివంతమైన దత్తాత్రేయ తిలకం- ఇలా ధరిస్తే పట్టిందల్లా బంగారమే!



నవగ్రహాలలో గురు గ్రహం శుభ గ్రహమని అంటారు. గురుగ్రహం అనుకూలత ఉంటే సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. ఒక్క గురు గ్రహం అనుకూలంగా ఉంటే చాలు తక్కిన గ్రహాలు అనుకూలంగా లేకపోయినా తలపెట్టిన కార్యాలన్నీ నిర్విఘ్నంగా పూర్తవుతాయి. గురు గ్రహం అంత శక్తివంతమైన గ్రహం. అయితే గోచార రీత్యా గురు గ్రహ అనుకూలత లేనప్పుడు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆ సమయంలో దత్తాత్రేయ స్వామి వంటి గురువులను ఆశ్రయించడం, కొన్ని ప్రత్యేక పరిహారాలు ఆచరించడం వలన శుభాలు కలుగుతాయని అంటారు. ఆ పరిహారాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

### త్రిమూర్తుల స్వరూపం దత్తాత్రేయుడు

సృష్టి స్థితి లయకారులైన త్రిమూర్తులు తమ తమ అంశాలను ఒక్కటిగా చేసి అత్రి మహర్షి, అనసూయ దంపతులకు వరపుత్రుడిగా జన్మిస్తాడు. ఆ వరపుత్రుడే దత్తాత్రేయుడు. బాల్యం నుంచి ఎన్నో మహిమలు ప్రదర్శిస్తూ, దిగంబరుడిగా, అవధూతగా ఆవిర్భవించిన దత్తాత్రేయ స్వామిని ఆశ్రయించడం వలన గురు గ్రహ దోషాలు తొలగుతాయని విశ్వాసం. దత్తాత్రేయుని అనుగ్రహాన్ని పొందడానికి ఉద్దేశించిన ఒక శక్తివంతమైన పరిహారాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

### గురువారం దత్తాత్రేయుని పూజ

గురు గ్రహ అనుగ్రహం పొందడానికి గురువారం రోజు దత్తాత్రేయుని ఆరాధించాలి. గురువారం రోజు సూర్యోదయం తోనే తలారా స్నానం చేసి పూజామందిరంలో దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని కానీ చిత్రపటాన్ని కానీ ప్రతిష్టించుకోవాలి. ముందుగా ఒక మట్టి ప్రమిదలో ఆవు నెయ్యి పోసి అందులో ఐదు ఒత్తులు వేసి దీపారాధన చేయాలి. దత్తుని విగ్రహాన్ని కనుక ప్రతిష్టిస్తే పంచామృతాలతో అభిషేకం చేయాలి. అనంతరం గురువుకు పసుపు రంగు ప్రీతికరం కాబట్టి పసుపు రంగు పూలతో దత్తాత్రేయ స్వామిని అలంకరించాలి.

### పూజా విధానం

పసుపు రంగు అక్షింతలతో, పువ్వులతో దత్తాత్రేయ స్వామిని అష్టోత్తర శతనామాలతో అర్చించాలి. అనంతరం పసుపు రంగులో ఉండే అరటిపండ్లు, పులిహోర, లడ్డులు వంటి ప్రసాదాలు నివేదించాలి. పూజ పూర్తయ్యాక శ్రీ దత్తస్తవం, దత్తాత్రేయ కవచం, గురుచరిత్ర పారాయణ చేయాలి. చివరగా కర్పూర నీరాజనం ఇచ్చి నమస్కరించుకోవాలి. పూజ పూర్తయ్యే వరకు ఉపవాసం ఉండాలి. ఈ పూజలో దత్తాత్రేయ తిలకాన్ని తయారు చేయడం విశేషం. దత్తాత్రేయ తిలకమంటే ఏమిటో చూద్దాం.

### దత్తాత్రేయ పరిపూర్ణ అనుగ్రహం అందించే దత్తాత్రేయ తిలకం

గురుగ్రహ దోష నివారణకు శక్తివంతమైన పరిహారం దత్తాత్రేయ తిలక ధారణం. ఈ తిలకాన్ని గురువారం రోజు మాత్రమే తయారు చేయాలి. దత్తుని పరిపూర్ణ అనుగ్రహాన్ని అందించే ఈ దత్తాత్రేయ తిలకాన్ని అరటి పువ్వు తిలకం అని కూడా అంటారు. ఇంతకు ఈ తిలకాన్ని ఎలా తయారు చేయాలో చూద్దాం.

### అరటి పువ్వు తిలకం

గురుగ్రహానికి ప్రతీక అరటి చెట్టు. అందుకే గురువు అనుగ్రహం కోరుకునే వారు అరటి చెట్టును పూజించాలని శాస్త్రం చెబుతోంది. గురువారం రోజున అరటి చెట్టు పువ్వులను తీసుకుని వచ్చి నీడలో ఆరబెట్టి , కొత్త మట్టి కుండలో ఈ పువ్వులను వేసి పొయ్యిపై పెట్టి బాగా వేయించాలి. అరటి పువ్వులు పూర్తి స్థాయిలో నల్లగా మారిపోయిన తర్వాత మెత్తగా నూరి నూతన చెట్టును పూజించాలని శాస్త్రం చెబుతోంది. గురువారం రోజున అరటి చెట్టు పువ్వులను తీసుకుని వచ్చి నీడలో ఆరబెట్టి , కొత్త మట్టి కుండలో ఈ పువ్వులను వేసి పొయ్యిపై పెట్టి బాగా వేయించాలి. అరటి పువ్వులు పూర్తి స్థాయిలో నల్లగా మారిపోయిన తర్వాత మెత్తగా నూరి నూతన వస్త్రంలో వేసి జల్లించి మెత్తగా పొడి తయారు చేసుకోవాలి. ఈ పద్ధతిని 'వస్త్ర కాయం' అంటారు. ఈ పొడిలో కొద్దిగా పచ్చకర్పూరం, సింధూరం, గోరోజనం, తుంగ గడ్డల పొడి, కుంకుమ, కొద్దిగా పసుపు, ఆవు నెయ్యి, కొద్దిగా పసుపు నీరు పోసి బాగా కలిపితే అది తిలకం వలే తయారవుతుంవస్త్రంలో వేసి జల్లించి మెత్తగా పొడి తయారు చేసుకోవాలి. ఈ పద్ధతిని 'వస్త్ర కాయం' అంటారు. ఈ పొడిలో కొద్దిగా పచ్చకర్పూరం, సింధూరం, గోరోజనం, తుంగ గడ్డల పొడి, కుంకుమ, కొద్దిగా పసుపు, ఆవు నెయ్యి, కొద్దిగా పసుపు నీరు పోసి బాగా కలిపితే అది తిలకం వలే తయారవుతుంది.

### తిలక ధారణ ఇలా

ఈ తిలకాన్ని ఒక సీసాలో భద్రపరిచి దానిమ్మ పుల్ల, వెండి పుల్ల, బంగారు పుల్లతో నుదుటన బొట్టుగా పెట్టుకోవాలి. ప్రతి రోజు ఉదయం స్నానం చేసి శుచిగా పూజ జరుపుకోవడానికి వెళ్లే ముందు ఈ బొట్టును పెట్టుకొని పూజాదులు జరుపుకుంటే చాలా మంచి ఫలితాలు వస్తాయి.

### అరటి పువ్వు తిలకధారణ ఫలం

రోజూ అరటి పువ్వు తిలకధారణ చేయడం వల్ల ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. దాంపత్య జీవితంలో అన్యోన్యత పెరుగుతుంది. శత్రువులు కూడా మిత్రులు అవుతారు. ప్రయాణాలు విజయవంతం అవుతాయి. వృత్తిలో పురోగతి, ధన లాభాలు కలుగుతాయి. వ్యాపారం విపరీతంగా అభివృద్ధి అవుతుంది. అవివాహితులకు వివాహ యోగం కలుగుతుంది. వివాహితులకు సత్సంతానం కలుగుతుంది. రాజకీయాలలో రాణించాలనుకునే వారికి మంచి గుర్తింపు లభిస్తుంది. పదవీయోగం కలుగుతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే పట్టిందల్లా బంగారం అవుతుంది.అరటి పువ్వు తిలకధారణ గురుగ్రహ దోషాన్ని నివారించే శక్తివంతమైన పరిహారంగా బ్రహ్మాంలభిస్తుంది. పదవీయోగం కలుగుతాయి. ఒక్క లభిస్తుంది. పదవీయోగం కలుగుతాయి. ఒక్క డ పురాణం పేర్కొంటోంది. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## గురువాయూర్ మహత్వం : ఆ శ్లోకాన్ని పారాయణ చేస్తే సమస్త రోగాలు దూరం!

జగన్నాటక సూత్రధారి అయిన శ్రీకృష్ణుడు వెలసిన దివ్యక్షేత్రం గురువాయూర్. ద్వాపరయుగం చివరలో ద్వారకా నగరం సముద్రంలో మునిగి పోయాక అక్కడ మాయమైన శ్రీకృష్ణుడు సముద్ర జలాలపై తేలుతూ కనిపించగా సాక్షాత్తు దేవతల గురువైన బృహస్పతి, వాయుదేవుడు కలిసి కృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించిన పుణ్య ప్రదేశం గురువాయూర్! భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందిన ఈ క్షేత్రం కొన్ని వేల సంవత్సరాల నుంచి పూజలందుకోవడం విశేషం. సాధారణంగా ఎంతో కఠిన తపస్సు చేస్తే గాని సాధ్యం కానీ మోక్షం గురువాయూర్ శ్రీకృష్ణుని దర్శించినంత మాత్రానే లభిస్తుందని విశ్వాసం. కేరళ రాష్ట్రం త్రిశూర్ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో వెలసిన దివ్యధామం గురువాయూర్!



### గురువాయూర్ అంటే?

దేవతల గురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ప్రతిష్టించిన శ్రీకృష్ణుని క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది. ద్రవిడ భాషలో 'అప్ప' అంటే తండ్రి అని అర్థం. గురువు, వాయువుల పేర్లతో వెలసిన పరబ్రహ్మం కాబట్టి ఇక్కడ శ్రీకృష్ణుని గురువాయూరప్ప అంటారు. దక్షిణ ద్వారకగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్ర స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

### స్థల పురాణం

సాక్షాత్తు శ్రీకృష్ణుడే ద్వాపర యుగాంతంలో తన విగ్రహాన్ని తయారు చేసి తన శిష్యుడైన ఉద్ధవునికి ఇచ్చినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ద్వాపర యుగాంతంలో వచ్చిన మహాప్రళయంలో ప్రపంచమంతా నీట మునిగింది. ఈ సమయంలో వాయువు తన ప్రభంజనంతో సముద్రాన్ని ఉప్పొంగించగా, గురువు వాయుదేవునితో కలిసి సముద్ర జలాలపై తేలియాడుతున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని గురువాయూర్?లో ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. మహిమాన్వితమైన ఈ శ్రీకృష్ణుని విగ్రహం రాతితోను, లోహంతోను కాకుండా 'పడ అంజనం' అనే మిశ్రమంతో తయారైనట్లు తెలుస్తోంది.

### జనమేజయుడు స్వస్థత పొందిన క్షేత్రం

మహా భారతం ప్రకారం అర్జునుని మనమడు, అభిమన్యుని కుమారుడు అయిన పరీక్షిత్ మహారాజును నాగులరాజు అయిన తక్షకుడు కాటు వేస్తాడు. అప్పుడు పరీక్షిత్ మహారాజు కుమారుడు జనమేజయుడు అందుకు ఆగ్రహించి భయంకరమైన సర్పయాగాన్ని నిర్వహిస్తాడు. ఈ ఘటనతో సంబంధం లేని అమాయకమైన లక్షలాది నాగులు కూడా సర్పయాగంలో ఆహుతి అవుతాయి. ఈ పాపానికి గాను జనమేజయునికి కుష్టు వ్యాధి సంక్రమిస్తుంది. అప్పుడు జనమేజయుడు వ్యాధి నివారణ కోసం దత్తాత్రేయుని ఆశ్రయిస్తాడు. అప్పుడు దత్తాత్రేయ స్వామి సలహా మేరకు జనమేజయుడు గురువాయూర్?లో ఉంటూ ప్రతిరోజూ శ్రీకృష్ణుని దర్శించుకోవడం వలన క్రమేణా అతని కుష్టురోగం నయమైంది.

### ఆలయ విశేషాలు

దాదాపు 5000 సంవత్సరాల క్రితం వెలసిన ఈ ప్రాచీన ఆలయంలోని గర్భాలయంలో వెలసిన శ్రీకృష్ణుని 'ఉన్నికృష్ణన్' అంటారు. ఒక చేతిలో పాంచజన్యం, మరో చేతిలో సుదర్శన చక్రం, తక్కిన రెండు హస్తాల్లో కౌముది, తామర పుష్పంతో దర్శనమిచ్చే స్వామి దివ్య దర్శనం అపురూపం! అనిర్వచనీయం!

### నిర్మల దర్శనం

గురువాయూర్?లో ప్రధాన పూజారి తెల్లవారుజామున 3 గంటలకు పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా నాదస్వరంతో చిన్నికృష్ణుని నిద్ర లేపుతారు. ఈ దర్శనాన్ని 'నిర్మల దర్శనం' అంటారు. ప్రతిరోజూ స్వామికి విగ్రహాన్ని పాలు, గులాబీ అత్తరు, కొబ్బరినీళ్లు, గంధాలతో అభిషేకించి, పట్టు పీతాంబరాలు స్వర్ణాభరణాలతో అలంకరిస్తారు. బియ్యం పిండి, బెల్లం, నెయ్యితో చేసిన తీపి రొట్టెలు, కొబ్బరి ఉండలు, కొబ్బరి పాలు, బెల్లం, బియ్యంతో చేసిన పాయసం, పాలలో ఉడికించిన పిండిరొట్టెల్ని స్వామికి నైవేద్యంగా పెడతారు. పుత్తడితో చేసిన స్వామి ఉత్సవ విగ్రహాన్ని అంబారీ ఎక్కించి మేళతాళాలతో ప్రహరీ లోపల ఆలయం చుట్టూ మూడు సార్లు తిప్పుకొస్తారు. 108 శ్రీవైష్ణవ దివ్యదేశాల్లో ఈ క్షేత్రం లేనప్పటికీ వైష్ణవులకు గురువాయూర్ పవిత్ర ప్రదేశం.

### అన్నప్రాశనతో తొలగే గండాలు

గురువాయురప్ప సన్నిధిలో ప్రతిరోజు ఎంతో మంది చిన్నారులకు అన్నప్రాశన నిర్వహిస్తారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఆ పిల్లలకి ఎలాంటి విపత్తూ వాటిల్లదనేది భక్తుల విశ్వాసం. అలాగే స్వామి సమక్షంలో వివాహబంధం ద్వారా ఒక్కటైతే జీవితం ఆనందమయంగా ఉంటుందన్న నమ్మకంతో ప్రముఖుల నుంచి సామాన్యులవరకూ ఇక్కడ పెళ్లిళ్లు చేసుకునేందుకు ఇష్టపడతారు. అందుకే కేరళలో మరే గుడిలో లేనన్ని వివాహాలు ఇక్కడ జరుగుతుంటాయి. ఇక్కడ నిత్యం జరిగే మరో వేడుక తులాభారం. స్వామికి మొక్కులు తీర్చుకునే భక్తులు తమ బరువుకి సమానంగా అరటి పండ్లు, బెల్లం, కొబ్బరికాయలు, పంచదారను స్వామివారికి తులాభారం నివేదిస్తారు.

### పూజోత్సవాలు

గురువాయూర్?లో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగను 'ఆరతు' పండుగ అంటారు. ఈ సందర్భంగా ఆలయంలో పది రోజుల పాటు ఘనంగా వేడుకలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఏనుగులకు ఆటలు, వేడుకలు జరుగుతాయి. ఈ పది రోజులూ శ్రీకృష్ణుని ఆలయంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఇందులో కేరళ సాంప్రదాయ నృత్య రీతి కథాకళి శైలిలో శ్రీకృష్ణుని జీవిత చరిత్రను తెలిపే కార్యక్రమం ప్రధాన ఆకర్షణ.

### నారాయణీయంతో దూరమయ్యే రోగాలు

భాగవతాన్ని మలయాళంలో మేళపతూర్ నారాయణ భట్టతిరి అనువదించారు. దీన్నే నారాయణీయం అంటారు. గురువాయూర్ శ్రీకృష్ణుని సన్నిధిలో ఈ నారాయణీయాన్ని పూర్తిగా పారాయణ చేయడం వలన సమస్త రోగాలు దూరమవుతాయని విశ్వాసం.

ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే గురువాయూరప్ప గురువాయూరప్పును దర్శించి అనారోగ్య సమస్యల నుంచి శాశ్వతంగా విముక్తి పొందిన భక్తుల కథలు కోకొల్లలుగా ఉన్నాయి. అందుచేతనే దీర్ఘకాలిక వ్యాధులతో బాధ


## సమ్మర్‌లో టూర్ వేస్తున్నారా - ఇవి వెంట ఉంచుకోండి - ప్రాబ్లమ్స్ క్లియర్!



ఎన్ని డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా సరే, వేసవి అంటే టూర్లు ప్లాన్? చేయాల్సిందే! పిల్లలకు సెలవులు మొదలవడానికి ముందు నుంచే ఎక్కడి వెళ్లాలి? ఎలా వెళ్లాలి? అంటూ రకరకాల ప్రణాళికలు రూపొందిస్తుంటారు. అంతేకాకుండా ప్రయాణాల్లో అవసరమయ్యే సామాగ్రిని కూడా ముందే ప్రిపేర్? చేసుకుంటాం. అన్నీ ఆలోచించినా.. టూర్ల సమయంలో చిన్న చిన్న సమస్యలు ఎదురవుతుంటాయి. అయితే, అలాంటి కొన్ని చిట్టి సమస్యలకు స్టైలిష్ పరిష్కారాలు ఉన్నాయంటున్నారు ఫ్యాషన్? నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.ప్రయాణంలో సమస్యలు! :అన్ని ప్రదేశాలనూ చుట్టేయాలని, సరదాగా ఎంజాయ్? చేయాలని అందరికీ ఉంటుంది. కానీ, కొందరికి ప్రయాణంలో సమస్యలు ఎదురవుతుంటాయి. కారు, బస్సు, రైలులో జర్నీ స్టార్ట్ కాగానే వాంతులు మొదలవుతుంటాయి. అప్పటికీ ఏమీ తినకుండా, తాగకుండా ఉన్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండదు. అందుకే దీని కోసం ట్యాబ్లెట్లు, ఇంటి చిట్కాలంటూ ఎన్నెన్నో ప్రయత్నిస్తుంటారు. అయినా కొందరికి ప్రయోజనం ఉండదు. అలాంటి వారందరూ ఈసారి ఈ "యాంటీ నాసియా బ్యాండ్"ను ప్రయత్నించాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రేస్‌లెట్‌లా చేతికి పెట్టుకుని.. ఆక్యుప్రెజర్ పాయింట్‌కి దగ్గరగా బటన్ వచ్చేలా చేసి, దాన్ని ప్రెస్? చేస్తే సరి. అది ఆక్యుప్రెజర్ పాయింట్ మీద పనిచేసి, వాంతులు రాకుండా ఆపుతుందని అంటున్నారు. వీటిలోనూ వాచ్, బ్యాండ్.. ఇలా చాలా రకాలే వస్తున్నాయని.. ప్రయాణంలో వాంతుల సమస్య ఉన్న వారు ఓసారి ట్రై చేస్తే ఫలితం ఉంటుందని చెబుతున్నారు.వేసవిలో బీచ్‌లను మించిన ఉపశమనం ఏముంటుంది? పిల్లలతో అలా సరదాగా నీటిలో ఆడుకుంటుంటే ఆ మజానే వేరు. అయితే, ఆ సమయంలో కళ్లజోడు క్యారీ చేయడం కష్టంగా ఉంటుంది. తీసే అవకాశం ఉంటే పక్కన పెట్టేస్తాం. లేనప్పుడు ఏం చేయాలి? ఒకవేళ పొరపాటున కిందపడి పగిలితే అదో ఖర్చు. అందుకే ఈ సమస్యకు పరిష్కారంగా మార్కెట్లోకి "ఐ గ్లాస్ హోల్డింగ్ బ్రూచ్" వచ్చింది. దీన్ని దుస్తులకు ఒక బటన్‌లా పెట్టుకోవాలి. కళ్లజోడు అవసరం లేదనుకున్నప్పుడు తీసి, దీనికి తగిలిస్తే సరిపోతుంది. చూడటానికి స్టైలిష్‌గా కూడా ఉంటుంది. కళ్లజోడు తిప్పలూ తప్పుతాయి. ఏ దుస్తుల మీదకైనా సరిపోయే హెయిర్ స్టైల్ అంటే హెయిర్‌లీవ్ లేదంటే పోనీ అనే చెబుతారు. నార్మల్? సమయాల్లో ఇవి బాగానే ఉన్నా.. వేసవిలో మాత్ర ఈ సమస్య నుంచి బయటపడేందుకు చాలామంది ముందు జాగ్రత్తగా చేతికి బ్యాండ్? పెట్టేస్తుంటారు. కానీ ఇలా చేయడం వల్ల కొన్నిసార్లు రక్తప్రసరణకి ఇబ్బంది ఎదురువతుంది. అలాంటి సమయంలో "రబ్బర్‌బ్యాండ్ హోల్డర్ బ్రేస్‌లెట్" ప్రయత్నించాలని సూచిస్తున్నారు. చక్కగా గాజు లేదంటే మెటల్ బ్రేస్‌లెట్‌లా ఉంటుంది. దానికే హెయిర్ బ్యాండ్‌నీ పెట్టేసుకోవచ్చు. చూడటానికీ స్టైల్‌గా ఉండటంతోపాటు అవసరానికీ పనికొస్తుంది. పైగా ఏ దుస్తులకైనా నప్పేస్తుంది. రెండుమూడు కలర్స్? కలిపి వేరే గాజుల అవసరమూ ఉండదు.

## అపరాధ భావం'తో బాధపడుతున్నారా? - అతిగా ఆలోచించొద్దంటున్న నిపుణులు!

కొన్నిసార్లు కారణం ఉన్నా, లేకపోయినా మన కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్?పై కోప్పడుతుంటాం. వారిని మాటలతో, చేతలతో బాధపెట్టిన పరిస్థితులూ ఉంటాయి. అయితే, ఆ టైంలో 'నేను చేసేది సరైందే' అనిపించినా, కొంత సమయం గడిచిన తర్వాత 'నేను అలా ప్రవర్తించకుండా ఉండాల్సింది' అని పదేపదే అనుకుంటుంటాం. తప్పు చేశామనే అపరాధ భావం మనల్ని పట్టి పీడిస్తుంటుంది. పోనీ వారి దగ్గరకు వెళ్లి సారీ అడుగుదామంటే మనసొప్పదు. ఇలా బాధపడటం వల్ల మన మనసూ కుదుటపడదట. అందుకే, ఈ అపరాధ భావన నుంచి బయటపడి తిరిగి మామూలుగా మారడానికి నిపుణులు కొన్ని సలహాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పొరపాటు జరగకుండా : చాలామంది ఏదైనా పొరపాటు చేసినప్పుడో లేదా వివిధ కారణాల వల్ల ఇతరులపై కోపం ప్రదర్శించినప్పుడో తప్పు చేశామనే భావనతో ఉంటారు. అయితే, ఇలా బాధపడే ముందు, అసలు మనం చేసింది తప్పా? ఒప్పా? అని ప్రశాంతంగా ఆలోచించుకోమంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మనపై మనం నియంత్రణ కోల్పోతూ ఉంటామట. మరి కొన్ని సందర్భాల్లో మనకు తెలియకుండానే పొరపాటు జరగవచ్చు. కాబట్టి, జరిగిన సంఘటనను ఓ సారి గుర్తు చేసుకోవాలి. దీనివల్ల పొరపాటు ఎక్కడ చేశామో అర్థం అవుతుంది. మళ్లీ అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. తద్వారా మనలో ఉన్న అపరాధ భావన తొలగిపోతుంది. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే - ముఖం



అందంగా మెరిసిపోతుందట!
పదేపదే తలచుకోవద్దు : ఏదైనా పొరపాటు జరిగినప్పుడు చాలామంది దాన్ని పదేపదే తలుచుకుంటూ బాధపడుతుంటారు. కొన్నిసార్లైతే జరిగింది చిన్న సంఘటనే అయినా, దాని వల్ల పెద్దగా నష్టమేమీ జరగకపోయినా, చేసిన తప్పునే మళ్లీమళ్లీ తలచుకుంటూ బాధపడిపోతుంటారు. అయితే, చిన్న విషయాలకు కూడా ఇలా అతిగా ఆలోచించడం వల్ల మనసు తప్పు చేశామనే భావనతో నిండిపోయి, మానసిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్త పడడం మంచిదని చెబుతున్నారు.క్షమాపణ కోరండి : కొన్నిసార్లు అకారణంగా ఎవరినైనా నిందించినా వారి కంటే మనమే ఎక్కువగా బాధపడుతూ ఉంటాం. కానీ, వారి ముందు ఆ భావాలను బయటపెట్టలేం. అందుకే, వారి ముందుకు వెళ్లడానికి కూడా ధైర్యం చేయలేం. మరి కొంతమందైతే కేవలం వారితోనే కాకుండా వారికి సంబంధించిన వారితోనూ స్నేహపూర్వకంగా ఉండలేరు. దీంతో అనవసరంగా దూషించామనే భావన ఇంకా ఎక్కువైపోతుంది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు వెంటనే ఆ భారాన్ని దించేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. దీనికోసం మీరు ఎవరిని దూషించారో వారి దగ్గరకు వెళ్లి సారీ అడగండి. అసలు ఎలాంటి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చిందో వారికి వివరించండి. అలాగే, జరిగిన సంఘటనను మళ్లీ చేయనని వారికి హామీ ఇవ్వండి. అప్పుడు పెద్ద మనసుతో వారే మిమ్మల్ని మన్నించేస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ మనసు కూడా తేలికపడుతుందని వివరిస్తున్నారు.

# రైతుల సమస్యలు కాంగ్రెస్తోనే పరిష్కారం


**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్దశంకరంపేట(మెదక్):** రైతుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరిష్కారమవుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు నారాగౌడ్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం విలేకర్తుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రైతురుణమాఫీ, వరికి బోనస్, డ్రిప్, స్పింకర్లు, కేజ్వీల్స్, డ్రోన్లను సబ్సిడీపై అందజేసిందన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారంతో రైతులకు ఇబ్బందులు లేకుండా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, తప్పుడు ప్రచారాలను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెరుమాండ్లుగౌడ్, మురళి పంతులు సుభాష్ గౌడ్ ప్రశాంత్ రెడ్డి జైపాల్ గౌడ్ సుభాష్ ఆనంద్ రోమాల సాయిలు విట్టల్ తదితరులున్నారు.

## కీళ్ల నొప్పులకు అసలు కారణాలేంటి.. ఎన్ని రకాలుగా ఉంటాయి..?



నేటి తరుణంలో కీళ్ల నొప్పులు సాధారణ ఆరోగ్య సమస్యగా మారాయని చెప్పవచ్చు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ లేదా శరీర నిర్మాణ సంబంధిత సమస్యల కారణంగా చాలా మంది ఈ ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఇందులో ముఖ్యంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్టియోఆర్థరైటిస్ అనే రెండు వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చాలా మంది ఈ రెండూ ఒకటేనని భావిస్తారు. కానీ వీటి కారణాలు, లక్షణాలు, చికిత్స విధానాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి. అంటే శరీర రోగనిరోధక వ్యవస్థ పొరపాటున తన ఆరోగ్యకరమైన కణాలపైనే దాడి చేయడం. ముఖ్యంగా కీళ్ల చుట్టూ ఉండే పొరపై ప్రభావం చూపి తీవ్రమైన వాపు, నొప్పి, కీళ్లు దెబ్బతినే పరిస్థితిని కలిగిస్తుంది. ఈ వ్యాధి కేవలం కీళ్లకే పరిమితం కాకుండా చర్మం, కళ్లు, ఊపిరితిత్తులు, గుండె, రక్తనాళాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే దీనిని దీర్ఘకాలికంగా నియంత్రించడం చాలా ముఖ్యం.ఆర్థరైటిస్లో ఇవి రెండూ ప్రధాన రకాలు..ఇక ఆస్టియోఆర్థరైటిస్ మాత్రం వయస్సు, అధిక వినియోగం లేదా కీళ్లపై ఒత్తిడి కారణంగా ఏర్పడే సమస్య. కీళ్ల మధ్య ఉండే కార్టిలేజ్ క్రమంగా దెబ్బతినడం వల్ల ఎముకలు ఒకదానికొకటి రుద్దుకోవడం మొదలవుతుంది. దీని వల్ల నొప్పి, గట్టిపడటం, కదలికల్లో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా మోకాళ్లు, నడుము, వెన్నెముక వంటి బరువు మోసే కీళ్లలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రెండు వ్యాధుల లక్షణాల్లో కూడా స్పష్టమైన తేడాలు ఉంటాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్లో ఉదయం లేవగానే గంటల పాటు కీళ్లు గట్టిపడటం కనిపిస్తుంది. శరీర అలసట, స్వల్ప జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కూడా ఉండవచ్చు. ముఖ్యంగా శరీరంలోని రెండు వైపులా ఒకే కీళ్లు ప్రభావితమవడం దీని ప్రత్యేక లక్షణం. ఆస్టియోఆర్థరైటిస్లో అయితే కదలికలు చేసినప్పుడు నొప్పి పెరగడం, విశ్రాంతి తీసుకుంటే కొంత ఉపశమనం కలగడం కనిపిస్తుంది. కొద్దిసేపు కూర్చున్న తర్వాత లేదా నిద్రలేచినప్పుడు తాత్కాలికంగా కీళ్లు గట్టిగా అనిపిస్తాయి. అలాగే కీళ్లు కదిలించినప్పుడు రాపిడి శబ్దం వినిపించడం కూడా ఈ సమస్యలో సాధారణం. రుమటాయిడ్ ఆర్థరైటిస్కు జన్యుపరమైన కారణాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ధూమపానం వంటి అంశాలు కారణమవుతాయి. ఇక ఆస్టియోఆర్థరైటిస్కు వయస్సు, అధిక బరువు, పాత గాయాలు, ఒకే విధమైన శారీరక పనులు ఎక్కువకాలం చేయడం వంటి కారణాలు ప్రధానంగా ఉంటాయి.సరైన నిర్ధారణ ముఖ్యం.. వైద్యుల ప్రకారం, సరైన నిర్ధారణ చాలా ముఖ్యమని చెబుతున్నారు. ఆస్టియోఆర్థరైటిస్ను సాధారణంగా ఎక్స్రేలు, శారీరక పరీక్షల ద్వారా గుర్తిస్తారు. కీళ్ల మధ్య ఖాళీ తగ్గడం, ఎముక పెరుగుదల వంటి లక్షణాలు కనిపిస్తాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్ నిర్ధారణకు మాత్రం రక్తపరీక్షలు కూడా అవసరం అవుతాయి. రుమటాయిడ్ ఫ్యాక్టర్, యాంటీ-సీసీపీ యాంటీబాడీలు, ఈఎస్ఆర్, సీఆర్పీ వంటి ఇన్ఫ్లమేషన్ సూచికలను పరిశీలిస్తారు. చికిత్సలో కూడా రెండింటికీ వేర్వేరు విధానాలు ఉంటాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్లో వ్యాధి వేగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక మందులు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఔషధాలు, బయాలజికల్ థెరపీలు వాడతారు. ఆస్టియోఆర్థరైటిస్లో అయితే నొప్పి నియంత్రణ, ఫిజియోథెరపీ, బరువు తగ్గించడం, జీవనశైలిలో మార్పులు ముఖ్య పాత్ర పోషిస్తాయి.జాయింట్ రీప్లేస్మెంట్ చికిత్స..అధిక స్థాయిలో కీళ్లు దెబ్బతిన్నప్పుడు జాయింట్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్స అవసరం అవుతుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం రోబోటిక్ సాంకేతికతతో చేసే జాయింట్ రీప్లేస్మెంట్ చికిత్సలు మరింత కచ్చితత్వంతో, త్వరగా కోలుకునేలా సహాయపడుతున్నాయని పేర్కొంటున్నారు. కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే బరువును నియంత్రణలో ఉంచడం, తక్కువ ఒత్తిడి కలిగించే వ్యాయామాలు చేయడం, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎక్కువసేపు ఒకే స్థితిలో ఉండకుండా తరచూ కదలికలు చేయడం కూడా కీళ్ల గట్టిపడకుండా సహాయపడుతుంది. కొన్ని వారాలకు మించి కీళ్ల నొప్పులు కొనసాగితే, వాపు, వేడి లేదా కదలికల్లో ఇబ్బందులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..?



ఇటీవల కాలంలో గట్ హెల్త్ (జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం) గురించి అవగాహన పెరుగుతోంది. గట్ హెల్త్ జీర్ణక్రియకే పరిమితం కాకుండా శరీర రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యం వంటి అనేక అంశాలపై ప్రభావం చూపుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారాలనే తీసుకుంటున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటున్నప్పటికీ గట్ సమస్యలు తగ్గడం లేదని చాలా మంది చెబుతున్నారు. దీనికి కారణం కేవలం హెల్తీ ఫుడ్ మాత్రమే సరిపోదని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో గట్ మైక్రోబయోమ్ అనే సూక్ష్మజీవుల సమూహం ఉంటుంది. ఇవి జీర్ణక్రియకు సహాయం చేయడమే కాకుండా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ మైక్రోబయోమ్ సమతుల్యత దెబ్బతింటే,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా కూడా పూర్తి ప్రయోజనం కనిపించదు. పులియబెట్టిన ఆహారాలు అయితే..ఇలాంటి పరిస్థితుల్లో ఫెర్మెంటెడ్ ఫుడ్స్ లేదా పులియబెట్టిన ఆహారాలు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరానికి ఉపయోగకరమైన బ్యాక్టీరియాను అందించి గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యోగర్ట్, కేఫిర్, కిమ్చి, సావర్క్రాట్ వంటి ఆహారాల్లో మంచి బ్యాక్టీరియా అధికంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే కేవలం ఫెర్మెంటెడ్ ఫుడ్స్ మాత్రమే సరిపోవని, వాటితో పాటు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గింజలు, బీన్స్, ఓట్స్, పండ్లు, కూరగాయలు వంటి ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం మంచి బ్యాక్టీరియాకు ఇంధనంలా పనిచేస్తుంది. ఈ రెండూ కలిసి గట్ మైక్రోబయోమ్ను బలంగా ఉంచడంలో సహాయపడతాయి.జీర్ణ సమస్యలకు చెక్..ఇలా ఫెర్మెంటెడ్ ఫుడ్స్తో కూడిన ఆహారాన్ని రెండు వారాల పాటు క్రమంగా తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటం, పోషకాలు శరీరానికి బాగా అందడం, రోగనిరోధక శక్తి పెరగడం వంటి మార్పులు కనిపించే అవకాశం ఉంటుంది. అలాగే పొట్ట బరువుగా అనిపించడం, అజీర్ణం వంటి సమస్యలు కూడా తగ్గవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ ఆహారాలను ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. మొదట చిన్న మోతాదులో ప్రారంభించడం ఉత్తమం. ఉదాహరణకు రోజుకు అర కప్పు పెరుగు లేదా కొద్దిపాటి కిమ్చితో ప్రారంభించి, శరీరం అలవాటు పడిన తర్వాత నెమ్మదిగా మోతాదును పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రామచందర్

**తిర్యాణి:** మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని ఆయన సగృహంలో ఘనంగా నిర్వహించారు. ఉగ్రవాద వ్యతిరేక దినంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రామచందర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుద్దే విజయ్ పార్టీ సీనియర్ నాయకులు అంకం గౌరయ్య తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచందర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేశారని అన్నారు. యువతకు సాంకేతికతను చేరువ చేస్తూ దేశాన్ని ఆధునికీకరణ దిశగా తీసుకెళ్లిన నాయకుడు



రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బుర్ర



రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన సురేష్, పులి కొమురయ్య, కనుకుంట్ల సత్యం,తాట్ల ఎల్లయ్య, మంగ రాజ్యం, బోర్లకుంట లచ్చన్న, రంగు అంజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

**తిర్యాణి:** అనిల్ అన్న యువ సైన్యం ఫౌండర్ అనిల్ గౌడ్- జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో స్థానిక కొమరం భీం చౌరస్తాలో ఆయన అభిమానులు అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో అనిల్ గౌడ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. మండలంలో అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నట్లు వారి తెలిపారు. అనిల్ గౌడ్ దంపతులకు ఆయురారోగ్యాలు భగవంతుడు సమర్పించాలని కోరుకున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలకు ఏ అవసరం వచ్చినా అనిల్ అన్న యువ సైన్యం అందుబాటులో ఉండి సేవలందిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడవి రాజేష్, కన్నేపల్లి పంగిడిమాధర సర్పంచ్ తుమ్రం మాన్కు,మాడావి గోపాల్, ఆయన అభిమానులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, చిత్తారి సాగర్, పున్నం హరీష్, గద్దల మొగిలి పడిగేల అమర్, మేడిశెట్టి శంకర్, పెరుమండ్ల రంజిత్ గౌడ్, తదితరులున్నారు




# భీంపూర్లో 'జనజాతీయ గరిమా ఉత్సవ్' వైద్య శిబిరం

### ఎన్సీడీ, సికిల్సెల్, టీబీ స్క్రీనింగ్లు: ఓఆర్ఎస్ పంపిణీ

**తిర్యాణి:** కేంద్ర ప్రభుత్వ 'జనజాతీయ గౌరవ ఉత్సవ్, జన భాగస్వామ్య అభియాన్'లో భాగంగా మే 18 నుంచి 25 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల సందర్భంగా గురువారం రొంపల్లి కొలాంగూడలో వైద్య శిబిరం నిర్వహించారు. రొంపల్లి పీహెచ్సీ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో ఎన్సీడీ, సికిల్సెల్ అనీమియా, టీబీ స్క్రీనింగ్లు చేపట్టారు. ఉపాధి కూలీలకు, స్థానికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత నేపథ్యంలో వడదెబ్బ, డీహైడ్రేషన్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శిబిరంలో వైద్యాధికారి డా. పల్లవి, హెచ్ఈఓ వీరేశం,ఎంపీహెచ్ఎస్ రత్నమాల,కాంతలీల,



ఏఎన్ఎంలు సుశీల, భారతి,స్టాఫ్ నర్స్ రామాదేవి, పీఎం-జన్మన్ ఎంఎంయూ-8 సిబ్బంది శ్రావణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతాంగానికి సాగునీరు ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యం

**నారాయణఖేడ్ రీసెంట్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట :** నారాయణఖేడ్ ప్రాంత రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి కృషి మేరకు కీలక అడుగు పడింది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి రాయిపల్లి డ్యాం నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల బృందంలి పరిశీలించింది మానూర్ మండలం రాయిపల్లి గ్రామంలో సింగూర్ నీటి నిల్వ కొరకు ప్రతిపాదిత డ్యాం నిర్మాణ ప్రాజెక్టు పనుల్లో కీలక అడుగు పడింది. గురువారం రాయిపల్లి డ్యాం నిర్మాణ పనులను పరిశీలించిన ఇంజనీరింగ్ సిబ్బంద ఎమ్మెల్యే ప్రతిపాదించిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఇంజనీరింగ్ సిబ్బంది డ్యాం నిర్మాణ స్థలాన్ని పరిశీలించడానికి వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు పేర్కొన్నారుఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, నీటి నిల్వ సామర్థ్యం, భూసేకరణ డ్యాం డిజైన్పై ప్రజలు గ్రామ పెద్దలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ ప్రాంత రైతాంగానికి,



ప్రజలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, ఆయన సూచనల మేరకే ఈ రోజు అత్యున్నత స్థాయి అధికారులు ఇక్కడికి వచ్చి పరిశీలన జరిపారని అధికారులు తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన తదుపరి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ప్రముఖ అధికారులు పాల్గొన్నారు. వారిలో: చీప్ ఇంజనీర్ రాజమ్మ సూపర్డెంట్ ఇంజనీర్ పోచమల్లు రఘునాథరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

సుందర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీం జలేందర్ అసిస్టెంట్ ఇంజనీర్లు విద్యా మేడం,ప్రకాష్ ఉన్నారు.పాల్గొన్న స్థానిక నాయకులు,అధికారుల వెంట ఈ పరిశీలన కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రాజెక్ట ఆవశ్యకతను అధికారులకు వివరించారు. పాల్గొన్న వారిలో మాజీ సర్పంచ్ రాంచందర్, మాజీ ఎంపీటీసీ ధోండి పటేల్, మాష్ పటేల్ రాయిపల్లి గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ డ్యాం నిర్మాణం చేపడితే ఈ ప్రాంతం ఎంతో సస్యశ్యామలం అవుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు

# జాన్వీతో కలిసి సరదాగా ప్యాట్ కమిన్స్

క్రికెట్, సినిమా.. ఈ రెండు రంగాలకు ఇండియాలో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తాజాగా ఈ రెండు రంగాలకు చెందిన ఇద్దరు స్టార్స్ ఒకే వేదికపై సందడి చేశారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హైదరాబాద్‌లో జరిగిన ఓ ఫ్యాన్ ఈవెంట్‌లో కలుసుకున్నారు. ఎప్పుడూ మైదానంలో తన ఫాస్ట్ బౌలింగ్‌తో బ్యాటర్లను భయపెట్టే కమిన్స్.. ఇక్కడ మాత్రం తన సీరియస్‌నెస్‌ను పక్కనపెట్టి జాన్వీతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుతూ ఫ్యాన్స్‌ను ఫుల్ ఎంటర్‌టైన్ చేశాడు. హైదరాబాద్‌లో ఈవెంట్‌లో ఓ ఆసక్తికర ఘట్టం చోటు చేసుకుంది. ఫ్యాన్స్‌తో ఇంటరాక్ట్ అయ్యేందుకు స్టేజ్‌పై ఏర్పాటు చేసిన చిన్న క్రికెట్ సెటప్‌లో 'పెద్ది' మూవీ స్టార్ జాన్వీ కపూర్ బ్యాట్ పట్టుకోగా, కమిన్స్ బౌలింగ్ చేశాడు. ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ సరదాగా వేసిన బంతిని జాన్వీ కాస్త ముందుకు వచ్చి బలంగా షాట్ ఆడింది. అయితే ఎవరూ ఊహించని విధంగా ఆ బంతి నేరుగా వెళ్లి అక్కడే ఉన్న ప్రేక్షకుల్లోకి దూసుకెళ్లింది. సరిగ్గా అదే సమయంలో స్టేజ్ కింద ఓ అభిమాని తన మొబైల్‌లో ఈ ఫన్నీ దృశ్యాలను రికార్డ్ చేస్తున్నాడు. జాన్వీ కొట్టిన బంతి నేరుగా వెళ్లి ఆ ఫ్యాన్ ఫోన్‌కి తగలడంతో ఒక్కసారిగా అంతా షాక్ అయ్యారు. ఈ అనుకోని సంఘటనతో స్టేజ్ మీద ఉన్న జాన్వీ కూడా



కంగుతింది. ఆ తర్వాత క్షణాల్లోనే అక్కడి వాతావరణం అంతా నవ్వులు, కేకలతో నిండిపోయింది. ఈ యాక్సిడెంటల్ షాట్, ఆ వెంటనే జాన్వీ ఇచ్చిన రియాక్షన్‌కు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి. ఈ క్యూట్ అండ్ షాకింగ్ ఇన్సిడెంట్ తర్వాత జాన్వీ కపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించింది. బంతి తగిలిన అభిమానికి క్షమాపణలు చెబుతూ ఓ పోస్ట్ పెట్టింది. "నేను కొట్టిన బంతి ఎవరి కంటికైతే తగిలిందో వాళ్ళకి సారీ.. క్రికెట్ ఆడేటప్పుడు నా బ్యాలెన్స్ ఇంకా పూర్తిగా సెట్ కాలేదు, కానీ ఎప్పటికీ నేను చఅవషఝశ్రీ–ఖఅఎవ బేబీనే" అంటూ సరదాగా రాసుకొచ్చింది. ఈ పోస్ట్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' సినిమా కోసం సుమారు 150 రోజుల పాటు కఠినమైన క్రికెట్ శిక్షణ తీసుకుంది జాన్వీ కపూర్. అందుకే ఈమెకు క్రికెట్‌లో మంచి టాలెంట్ ఉ:ది. కోచ్ అభిషేక్ నాయర్ పర్యవేక్షణలో ప్రొఫెషనల్ క్రికెటర్‌లా బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యాలు నేర్చుకుంది ఈ బ్యూటీ. ఈ ప్రాక్టీస్ సమయంలో జాన్వీకి చాలా దెబ్బలు కూడా తగిలాయి. ఆ ప్రాక్టీస్ ఇప్పుడిలా పనికొచ్చింది. కమిన్స్, జాన్వీ కలిసిన ఈ అరుదైన క్రికెట్–సినిమా క్రాస్‌ఓవర్ మూమెంట్ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. సినిమా వాళ్లను చూడటానికి వచ్చిన అభిమానులకు స్టార్ క్రికెటర్ కూడా తోడవడంతో ఈవెంట్‌కు విపరీతమైన క్రేజ్ వచ్చింది. జాన్వీ ఆడిన పవర్‌ఫుల్ షాట్‌పై, పాపం వీడియో తీసుకుంటూ బంతి బారిన పడ్డ ఆ అభిమానిపై నెటిజన్లు రకరకాల మీమ్స్, జోక్స్ క్రియేట్ చేస్తున్నారు. ఏదేమైనా.. రీసెంట్ టైమ్స్‌లో జరిగిన అత్యంత ఫన్నీ అండ్ ఎంటర్‌టైనింగ్ సెలబ్రిటీ ఈవెంట్‌గా ఇది నిలిచిపోయింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. పెద్ది సినిమాలో కూడా క్రికెట్ నేపథ్యం ఉంది. మే 22న ఉప్పల్ స్టేడియంలో జరగబోయే మ్యాచ్‌లో పెద్ది సినిమా ప్రమోషనల్ యాక్టివిటీ కూడా ఉంది.

# సారా టెండూల్కర్‌కు అవమానం



సెలబ్రిటీలను కొందరు ప్రశాంతంగా ఉంచడం లేదు. నిత్యం ఏదో ఒక వివాదం సృష్టిస్తున్నారు. తాజాగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ ఫొటోలు, వీడియోలు పోస్టు చేయడం తీవ్ర దుమారం రేపింది. అంతేకాకుండా ఆమె వదినపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో అతడిపై సారాతోపాటు నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యవహారంపై సారా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసహ్యంగా మాట్లాడుతున్నారని మండిపడుతూ వెంటనే డిలీట్ చేయాలని కోరారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ముంబైలో నివసిస్తున్నారు. సచిన్ కుమార్తె కావడంతోపాటు ఆమె నిత్యం సోషల్ మీడియాలో తన ఫొటోలు, తనకు సంబంధించిన విశేషాలు పంచుకుంటుండడంతో ఆమెకు అభిమానులు పెరుగుతున్నారు. ఆమె సెలబ్రిటీ స్థాయి గుర్తింపు పొందడంతో ఎక్కడకు వెళ్లినా సారా టెండూల్కర్‌ను చుట్టుముడుతున్నారు. ఈ క్రమంలో ముంబై ఎయిర్‌పోర్టుకు తన వదినతో కలిసి సారా టెండూల్కర్ వెళ్లిన సమయంలో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఫొటోలు, వీడియోలు తీశారు. అవి తీసిన వ్యక్తి సోషల్ మీడియాలో పంచుకుంటూ సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెపై బాడీ షేమింగ్‌కు పాల్పడ్డారు. 'మీరు చాలా అసహ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇది జర్నలిజం కాదు. మమ్మల్ని ప్రశాంతంగా వదిలేయాలి' అని సారా టెండూల్కర్ విజ్ఞప్తి చేశారు. సారా టెండూల్కర్ స్పందించడంతో వెంటనే ఆ వ్యక్తి వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించారు. పోస్టును తొలగించిన వ్యక్తిని సారా టెండూల్కర్ అంతటితో వదిలేయకుండా.. 'మీ పోస్ట్‌ను డిలీట్ చేసి ఉండొచ్చు. కానీ మీలోని అసహ్యకరమైన ఆలోచనా విధానాన్ని ఏమాత్రం మారదు' అని బుద్ధి చెప్పారు. సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్‌కు మార్చి 5వ తేదీన సానియా చంఢోక్‌తో వివాహమైన విషయం తెలిసిందే. ఎయిర్‌పోర్టులో వదన సానియాతో కలిసి వెళ్తుండగా సదరు జర్నలిస్టు (పాపరాజీ) వీడియో తీసి పోస్టు చేయడం దుమారం రేపింది. ఇది ఇంతటితో ఆగే అంశం కాదని.. ఆ జర్నలిస్టుపై సారా టెండూల్కర్ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అతడి నుంచి క్షమాపణ అడగడమే కాకుండా అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని సమాచారం. ఇది ఇలా ఉంటే 28 ఏళ్ల సారా టెండూల్కర్ ఇంకా వివాహం చేసుకోలేదు. ప్రస్తుతానికి తండ్రి స్థాపించిన ఫౌండేషన్‌తోపాటు పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఓ కొత్త వ్యాపారం ప్రారంభించిన విషయం తెలిసిందే.

# హార్దిక్ పాండ్యాకు షాక్ ఇచ్చిన బీసీసీఐ..



ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు గట్టి షాక్ తగిలింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడటమే కాకుండా, కెప్టెన్ కూడా జరిమానా బారిన పడటంతో ముంబై జట్టుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. బుధవారం రాత్రి కోల్‌కతాలోని ప్రసిద్ధ ఈడెన్ గార్డెన్స్ మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ , ముంబై ఇండియన్స్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా మైదానంలో ప్రవర్తించిన తీరుపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటగాళ్లు, సిబ్బంది కోసం రూపొందించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని పాండ్యా ఉల్లంఘించినట్లు మ్యాచ్ రెఫరీ నిర్ధారించారు. వెన్నునొప్పి కారణంగా గత మూడు మ్యాచ్‌లకు దూరమైన హార్దిక్ పాండ్యా, ఈ మ్యాచ్‌తోనే మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. అయితే, పునరాగమనం చేసిన మొదటి మ్యాచ్‌లోనే ఆయన వివాదంలో చిక్కుకున్నాడు. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. "మ్యాచ్ జరుగుతున్న సమయంలో క్రికెట్ కిట్ లేదా దుస్తులు, మైదానంలోని పరికరాలు (వికెట్లు, బెయిల్స్ మొదలైనవి) లేదా స్టేడియంకు సంబంధించిన వస్తువులను దుర్వినియోగం చేయడం లేదా వాటిపై కోపం ప్రదర్శించడం" తీవ్రమైన నేరం. హార్దిక్ పాండ్యా ఈ నిబంధననే ఉల్లంఘించినట్లు తేలింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్ జరుగుతున్న సమయంలో, 10వ ఓవర్ నాల్గవ బంతి వేసిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో బౌలింగ్ చేస్తున్న హార్దిక్ పాండ్యా, బంతి వేసి తిరిగి తన రన్–అప్ మార్క్ వైపు వెళ్తున్న క్రమంలో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కోపంతో గట్టిగా వికెట్లపై ఉన్న బెయిల్స్‌ను చేత్తో కిందకు పడేసాడు. ఆయన ప్రదర్శించిన ఈ దూకుడు ప్రవర్తన అటు అంపైర్లతో పాటు మ్యాచ్ అధికారుల దృష్టికి వెళ్లింది. మైదానంలో హార్దిక్ పాండ్యా అంతలా అసహనానికి లోనవడానికి ముంబై ఫీల్డర్ల నిర్లక్ష్యమే కారణమని స్పష్టమవుతోంది. ఆ ఓవర్‌కు ముందే.. పాండ్యా వేసిన బంతికి కేకేఆర్ బ్యాటర్ రోవ్‌మన్ పావెల్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను ముంబై ఫీల్డర్లు దీపక్ చాహర్, రాబిన్ మింజ్ వదిలేశారు. పావెల్ ఇచ్చిన టాప్–ఎడ్జ్ క్యాచ్‌ను అందుకోవడానికి వీరిద్దరిలో ఎవరూ చొరవ చూపకపోవడంతో, బంతి వారిద్దరి మధ్యలో బౌండరీ లైన్ దగ్గర పడింది. అప్పటికి పావెల్ కేవలం 14 పరుగుల (8 బంతుల్లో) వద్ద మాత్రమే ఉన్నాడు. ఈ సులువైన క్యాచ్ మిస్ అవ్వడం పాండ్యాకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ క్యాచ్ డ్రాప్ అయిన వెంటనే, మనీష్ పాండే వరుసగా రెండు ఫోర్లు కొట్టి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌ను చీల్చిచెండాడాడు. అటు క్యాచ్ మిస్ అవ్వడం, ఇటు వరుసగా ఫోర్లు పడటంతో పాండ్యా తన నిరాశను, కోపాన్ని అణచుకోలేక వికెట్లపై చూపించాడు.



# మహమ్మద్ షమీకి కోర్టులో భారీ ఊరట

ఐపీఎల్ 2026లో బిజీగా ఉన్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి కోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన భార్య హసీన్ జహాన్ దాఖలు చేసిన ఓ వివాదాస్పదన కేసులో న్యాయస్థానం షమీని నిర్దోషిగా ప్రకటిస్తూ సంచలన తీర్పునిచ్చింది. భార్య హసీన్ జహాన్ గతంలో మహమ్మద్ షమీపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. షమీ తనకు ఇచ్చిన లక్ష రూపాయల విలువైన చెక్ బ్యాంకులో బౌన్స్ అయిందంటూ ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ కేసు గత నాలుగేళ్ళుగా కోల్‌కతాలోని అలీపూర్ కోర్టులో విచారణలో ఉంది. ఇరుపక్షాల వాదనలను విన్న అలీపూర్ కోర్టు.. తుది తీర్పును వెల్లడిస్తూ మహమ్మద్ షమీపై ఉన్న చెక్ బౌన్స్ ఆరోపణలను కొట్టివేసింది. ఆయనను ఈ కేసు నుంచి పూర్తిగా విముక్తుడిని చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ వివాదం పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు హసీన్ జహాన్ ఖర్చుల నిమిత్తం నెలకు రూ. 1.5 లక్షలు, అలాగే వారి కుమార్తెకు రూ. 2.5 లక్షల చొప్పున చెల్లించాలని న్యాయస్థానం పేర్కొంది. ఒకవేళ మహమ్మద్ షమీ తన కూతురు అదనపు అవసరాల కోసం తన స్వచ్ఛంద నిర్ణయంతో ఇంకా ఎక్కువ మొత్తాన్ని ఇవ్వాలనుకుంటే.. దానికి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. కాగా గతేడాది జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ భార్య, కుమార్తె భృతి కోసం షమీ నెలకు రూ. 4 లక్షలు ఇవ్వాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

# ఐపీఎల్ రికార్డులను బద్దలు కొట్టిన వైభవ్ సూర్యవంశీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన రికార్డుల పరంపరను కొనసాగిస్తున్నాడు. జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విధించిన 221 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో సూర్యవంశీ కేవలం 38 బంతుల్లోనే 93 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఒక ఐపీఎల్ సీజన్ లో 500 పరుగుల మార్కును అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు 2018 లో ఢిల్లీ డెర్‌డెవిల్స్ తరపున 20 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన రిషబ్ పంత్ రికార్డును ఈ యువ ఆటగాడు అధిగమించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో కనీసం 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్లలో 236.3 అత్యధిక స్ట్రైక్ రేట్‌తో సూర్యవంశీ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ ద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ లో 50 సిక్సర్లు బాదిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం ఈ 2026 సీజన్ లో ఆయన ఖాతాలో మొత్తం 53 సిక్సర్లు ఉన్నాయి. ఒకే ఇన్నింగ్స్‌లో 10 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు రెండుసార్లు కొట్టిన రేర్ రికార్డును కూడా ఆయన దక్కించుకున్నాడు. తాజా డేటా ప్రకారం, పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు (60 సిక్సర్లు) కొట్టిన జట్టుగా రాజస్థాన్ రాయల్స్ సరికొత్త ఐపీఎల్ రికార్డు నెలకొల్పింది. ఇందులో సూర్యవంశీ ఒక్కడే 37 సిక్సర్లు బాదగా, యశస్వి జైస్వాల్ 12, మిగిలిన టీమ్ సభ్యులు 11 సిక్సర్లు కాంట్రిబ్యూట్ చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వైభవ్ సూర్యవంశీ (93 పరుగులు, 10 సిక్సర్లు, 7 ఫోర్లు) బ్లిస్టరింగ్ స్టార్ట్ ఇచ్చాడు. ఆయనతో పాటు ధ్రువ్ జురెల్ కూడా 38 బంతుల్లో 53 పరుగులతో రాణించడంతో రాయల్స్ జట్టు కేవలం 3 వికెట్లు కోల్పోయి సులువుగా విజయాన్ని అందుకుంది.

# ప్లేఆఫ్స్ రేసులో రాజస్థాన్ రాయల్స్



ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న సమయంలో రాజస్థాన్ రాయల్స్ ముందడుగు వేసింది. రేసులో కొనసాగాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్థాన్ అద్భుతంగా ఆడి లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ రేసులో ఇంకా తానున్నానని రాజస్థాన్ ప్రకటించగా.. 9వ ఓటమితో లక్నో పాయింట్ల పట్టికలో తన అట్టడుగు స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ భారీ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. లక్నో విధించిన 221 లక్ష్యాన్ని 7 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఛేదించింది. బాల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి భారీ స్కోర్ నమోదు చేశాడు. అర్ధ సెంచరీ వరకు నిలకడగా ఆడి అనంతరం రెచ్చిపోయాడు. బ్యాట్‌తో బీభత్సం సృష్టించి 38 బంతుల్లో 93 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు కొట్టగా.. పది సిక్సర్లతో గ్రౌండ్‌లో ప్రేక్షకులకు పసందైన విందు అందించాడు. ఎక్కడా కూడా తగ్గకుండా ఆడుతూ జట్టు విజయానికి మార్గం వేశాడు. సెంచరీ పూర్తి చేసి ఆటను ముగిస్తాడనుకుంటే కుదరలేదు. కెప్టెన్ యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి సత్తా చాటగా.. ధ్రువ్ జురెల్ మరో అద్భుత ప్రదర్శన చేసి అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 38 బంతుల్లో 53 పరుగులు చేసి మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ప్రిటోరియస్ (7), డొనవన్ ఫెరెరా (16) విజయానికి కావాల్సిన పరుగులు చేశారు. ప్రత్యర్థి ప్లేఆఫ్స్ కలను దెబ్బతీసేందుకు లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు ఏమాత్రం శ్రమించలేదు. ఆకాశ్ సింగ్, మొహిసిన్ ఖాన్ ఒక్కో వికెట్ పరిమితమవగా.. మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జియాంట్స్ నిర్ణీత 20 ఓవర్లకు ఐదు వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలనే కసితో మిచెల్ మార్ష్ అద్భుతంగా ఆడి విధ్వంసం సృష్టించాడు. 57 బంతుల్లో 96 పరుగులు చేసి కొద్దిలో సెంచరీని మిస్సయ్యాడు. 11 ఫోర్లు, ఐదు సిక్సర్లతో దుమ్మురేపాడు. ఏమాత్రం బెరుకు లేకుండా పవర్‌ప్లే నుంచే దూకుడు ప్రారంభించగా.. అతడికి జోష్ ఇంగ్లిష్ జత కలిశాడు. 29 బంతుల్లో ఇంగ్లిష్ 60 పరుగులు చేసి సత్తా చాటాడు. ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లతో దూకుడుగా ఆడి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. నికోలస్ పూరన్ (16) తక్కువ స్కోర్ చేయగా.. కెప్టెన్ రిషబ్ పంత్ 32 బంతుల్లో 35 పరుగులతో రాణించాడు. రాజస్థాన్ బౌలింగ్ మెరుగవ్వాలని బౌలర్ల ప్రదర్శన చూస్తే చెప్పవచ్చు. యశ్ పూజా రెండు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ పడగొట్టాడు.

# రఘువంశీపై వరుణ్ చక్రవర్తి తీవ్ర ఆగ్రహం



ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠతో పాటు స్టేడియంలో హైవోల్టేజ్ డ్రామాకు వేదికైంది. ముంబై ఇన్నింగ్స్ సమయంలో కేకేఆర్ ప్లేయర్ల మధ్య జరిగిన ఓ పొరపాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఫామ్‌లో ఉన్న ముంబై బ్యాటర్ తిలక్ వర్మ ఇచ్చిన ఓ సులువైన క్యాచ్‌ను కేకేఆర్ ఫీల్డర్లు నేలపాలు చేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆ క్యాచ్‌ను రెండు చేతులతో సురక్షితంగా అందుకునే సమయానికి వికెట్ కీపర్ అంగ్క్రిష్ రఘువంశీ చేసిన అత్యుత్సాహం వల్ల ఆ క్యాచ్ చేజారింది. ఫీల్డింగ్ సమయంలో వరుణ్ చక్రవర్తి క్యాచ్ కోసం ముందే కాల్ ఇచ్చినప్పటికీ.. అంగ్క్రిష్ రఘువంశీ బంతిని క్యాచ్ పట్టుకోవడానికి వరుణ్ వైపు దూకాడు. ఈ క్రమంలో ఇద్దరు గట్టిగా ఢీకొనడంతో వరుణ్ చక్రవర్తి చేతుల్లో పడిన బంతి కాస్తా కిందపడిపోయింది. తాను పట్టుకున్న క్యాచ్ ను కీపర్ నిర్లక్ష్యం వల్ల చేజార్చుకోవాల్సి రావడంతో వరుణ్ చక్రవర్తి స్టేడియంలోనే రఘువంశీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఊహించని ఘర్షణ, డ్రామాను చూసి స్టేడియంలోని అభిమానులతో పాటు టీవీ ప్రేక్షకులు సైతం షాక్‌కు గురయ్యారు. అయితే ఈ క్యాచ్ డ్రాప్ వల్ల కేకేఆర్ జట్టుకు పెద్దగా నష్టం జరగలేదు. లభించిన లైఫ్ లైన్‌ను ముంబై బ్యాటర్ తిలక్ వర్మ అస్సలు ఉపయోగించుకోలేకపోయాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే ఓ అద్భుతమైన సెంచరీతో ఫామ్‌లో ఉన్న తిలక్.. ఈ మ్యాచ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం 20 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. తిలక్ వర్మ తక్కువ పరుగులు చేయడం ఒకెత్తయితే.. టీ20 మ్యాచ్‌లో వన్డే కంటే ఘోరంగా అత్యంత నిదానంగా బ్యాటింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

# మెగాస్టార్ హీరోగా 158వ చిత్రం

## క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్






మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణెళిశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణెళిశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.




## డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్

పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.

-------



## అభిమానికి క్షమాపణ చెప్పిన వరుణ్ ధావన్.. నెట్టింట ప్రశంసల వర్షం

బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్ తన అభిమాని పట్ల చూపిన చొరవ, చెప్పిన క్షమాపణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లక్నోలో జరిగిన ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనను కలవడానికి గంటల తరబడి ఎదురుచూసిన ఓ అభిమానిని కలవలేకపోయినందుకు ఆయన బహిరంగంగా విచారం వ్యక్తం చేశారు. హీరో స్పందించిన తీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.వరుణ్ ధావన్, ఆయన తండ్రి డేవిడ్ ధావన్ కాంబినేషన్‌లో వస్తున్న 'హై జవాని తో ఇష్క్ హోనా హై' సినిమా ప్రమోషన్ల కోసం చిత్రబృందం ఇటీవల లక్నోలో పర్యటించింది. ఈ కార్యక్రమంలో వరుణ్‌తో పాటు నటి మృణాల్ ఠాకూర్ కూడా పాల్గొన్నారు. తమ అభిమాన హీరోను చూసేందుకు ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. అయితే, ఓ మహిళా అభిమాని.. తాము 5 గంటల పాటు ఎదురుచూస్తే, వరుణ్ కేవలం 5 నిమిషాల్లోనే వెళ్లిపోయారంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేసి తన నిరాశను వ్యక్తం చేసింది.ఈ పోస్ట్ వైరల్ అవ్వడంతో వరుణ్ ధావన్ వెంటనే స్పందించారు. అదే పోస్ట్‌కు బదులిస్తూ.. "క్షమించండి, నేను మీకు ఆటోగ్రాఫ్ ఇవ్వలేకపోయాను. పోలీసులు మమ్మల్ని కాస్త ముందుగానే అక్కడినుంచి పంపించేశారు" అని వివరణ ఇచ్చారు. దీంతో పాటు, ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో మరో వీడియో పోస్ట్ చేసి లక్నో అభిమానులందరికీ క్షమాపణలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఏర్పాట్లతో పెద్ద వేదికపై కార్యక్రమం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. స్టార్ హీరో అయి ఉండి కూడా ఒక సాధారణ అభిమాని పోస్ట్‌కు స్పందించి, క్షమాపణ చెప్పడం పట్ల నెటిజన్లు వరుణ్‌ను అభినందిస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే మరో కథానాయికగా నటిస్తోంది.


## చిరుకు కూతురుగా అనస్వర



చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది.ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

------------------

# బాబీ డియోల్ బందర్ మూవీ





బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'ఢిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు



----


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com